

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

వైసీపీ పాలనలో దళితులపై దమనకాండ హద్దుల్లేకుండా సాగుతోంది. దళితుల హత్యలు, వారిపై నేరాలు, ఆటిదివేత, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల బనాయింపు, వేధింపులు పెద్ద సంఖ్యలో చోటుచేసు కుంటున్నాయి. గుంటూరు జిల్లా కంతేరులో దళిత యువకులపై వైసీపీ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నా నిందుతుల్ని వెంటనే అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలి. - నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# జగన్ కులం మతం డబ్బే!



- ఎవరి ప్రయోజనాలైనా తాకట్టు!
- టిడిపి అధికారంలోకి వచ్చాక పెళ్లిళ్ల నిర్వహణకు పాస్టర్లకు శాశ్వత లైసెన్సులు
- క్రైస్తవ కార్పొరేషన్ ఏర్పాటుచేసి దామాషా ప్రకారం నిధులిస్తాం
- పాస్టర్లతో ముఖాముఖిలో యువనేత నారా లోకేష్

3

# కదిలే పసుపు కెరటాలు



- జోరుగా భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య రథయాత్రలు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు

పసుపు సైనికులం.. అదరం, బెదరం.. అనేలా తెలుగుదేశం కార్యకర్తల హంగామాతో పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో చైతన్య రథయాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో లోని అంశాలపై ఎక్కడికక్కడ సభలు, చిన్నపాటి సమావేశాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈ యాత్రలు జరిగాయి.

10,11



7

## దళితులపైకి వైసీపీ కాలకేయులను వదిలారు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



8

## ఈ కీచకపాలన దేని కోసం, ఎవరికోసం?

- మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

యువగళం పాదయాత్ర | ఇప్పటి వరకు నడిచిన దూరం: 1770.7 కి.మీ. | 24-6-2023 నడిచిన దూరం: 17.3 కి.మీ.

చైతన్యరథం

# యువగళం-జనవాణి

# 136వ రోజు




## 24-06-2023

**మేనకూరు, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా).**

### పాలకులే కబ్జాదారులకు కొమ్ము కాస్తుంటే సర్కారు ఆస్తులకు రక్షణేదీ?!

ఈరోజు వజ్జావారిపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభించాను. మాచవరం గ్రామస్తులు తమ గోడు విన్నిస్తూ... ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నేతృత్వంలో మా గ్రామసర్పంచ్ భర్త, మరికొందరు వైసిపి నేతలు కలిసి గ్రామ పరిధిలోని మేత పోరంబోకు సర్వే నెం.207లో 263 ఎకరాల భూమి, సర్వేనెం. 226లో 136.7 ఎకరాల భూమిని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. చుట్టుపక్కల 14 గ్రామాల రైతులు పశుగ్రాసానికి ఈ భూమిపైనే ఆధారపడి ఉన్నాం. ఈ భూమిలో 51మంది దళితులకు ఏక్ సాల్ పట్టాలు, 18మందికి డికెటి పట్టాలు ఉన్నాయి. ఈ భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలపై మేము తహసీల్దారుని ప్రశ్నించగా, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైసిపి నేతలు మమ్మల్ని బెదిరించారు. దీనిపై మేము హైకోర్టును ఆశ్రయించగా, కేసు వాపసు తీసుకోవాలని ఫోన్లు చేసి వేధించారు. ఎమ్మెల్యే సదరు కంపెనీ వారితో కుమ్మక్కయి తిరుపతి జిల్లా కలెక్టర్‌పై తీవ్ర వత్తిడి తెస్తున్నారని చెప్పారు. తుమ్మూరుకు చెందిన కొనతం కాంతమ్మ తమ ఆవేదనను తెలియజేస్తూ... ఇందిరమ్మ హయాంలో మాకు 2 సెంట్ల స్థలం ఇచ్చారు. గతేడాది మా అమ్మకు ఆరోగ్యం బాగోలేక తిరుపతి ఆసుపత్రికి తీసుకెళ్లాం. పది రోజులు పాటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి తిరిగివచ్చే లోపు పలమాల నాగరాజు అనే వైసీపీ నాయకుడు మా స్థలంలో గోడ కట్టాడని వాపోయింది. కంచే చేనుమేసిన చందంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ఎమ్మెల్యేనే కబ్జాదారులకు తొత్తుగా మారితే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడుంది? రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి?

వజ్జావారిపాలెం శివారులో ఫ్యాక్స్‌కాన్ కంపెనీకి చెందిన బస్సులో ప్రయాణిస్తున్న ఉద్యోగులను కలిశాను. బల్లోల గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే చెల్లి మాట్లాడుతూ...నేను ఇంటర్ ఎంపీసీ చదివి ప్రస్తుతం శ్రీసిటీలో జాబ్ చేస్తున్నా.నెలకు రూ.13,500 జీతం వస్తోంది. మా తల్లిదండ్రులపై భారం లేకుండా కుటుంబాన్ని నడపడానికి సహాయ పడుతున్నానని సంతోషం వ్యక్తంచేసింది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నేను ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా చొరవతీసుకుని ఫ్యాక్స్‌కాన్‌ను శ్రీసిటీకి రప్పించాను.ఆసంస్థ రూ.12,700కోట్ల పెట్టుబడితో తమ యూనిట్ ను ఏర్పాటుచేసి, 14వేలమంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. ట్విస్ట్ ఏమిటంటే ఇదే కంపెనీ జగన్‌రెడ్డి గారి జె-ట్యాక్స్ బెడద తట్టుకోలేక లక్షమందికి ఉద్యోగాలు కల్పించే మరో యూనిట్ ఏర్పాటుకు ఇటీవల తెలంగాణాలో భూమిపూజ చేసింది. కూల్చడమే తప్ప నిర్మాణం తెలియని సైకో ముఖ్యమంత్రికి దోచుకోవడం, దాచుకోవడం తప్ప యువత భవిష్యత్తుపై శ్రద్ధ ఏముంటుంది?

పాదయాత్ర దారిలో శ్రీరామ్ నగర్‌కు చెందిన జానా పద్మమ్మ తన సమస్యను తెలియజేస్తూ...నా భర్త అనారోగ్యంతో 2011లో చనిపోయారు. 2012 నుండి నాకు వితంతు పెన్షన్ వస్తోంది. వైసీపీ వచ్చిన తొలి ఏడాదే నా పెన్షన్ తీసేశారు. మాకు ఎటువంటి ఆస్తులు కూడా లేవు, ప్రస్తుతం కూల్ డ్రింక్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాను. టిడిపికి ఓటువేశానన్న కక్షతోనే నా పెన్షన్ తొలగించారని వాపోయింది. వెంగమాంబపురానికి చెందిన చిట్టేటి చెంచయ్య మాట్లాడుతూ...నీరు - చెట్టు కింద గత ప్రభుత్వంలో రూ.2కోట్లతో కాల్వల్లో పూడిక తీత, చెరువు కట్ట పనులు చేశాను. మరో కోటిన్నరతో కల్వర్టులు, డ్రైనేజీ వాల్స్, సీసీరోడ్లు, బీటీ రోడ్ల పనులు చేశాను. బిల్లుల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతున్నాను. ఇంకా రూ.50 లక్షలు పెండింగులో ఉన్నాయి. బిల్లుల రాక అప్పుల వాళ్లు ఇంటివద్దకు వచ్చి గొడవచేస్తున్నారు. కొన్నిసార్లు వత్తిడి తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవాలని అనిపిస్తోందని కన్నీళ్ల పర్యంత మయ్యాడు. నెమళ్లపూడికి చెందిన మునిరాజా తమ కష్టాలను చెబుతూ నాతో పాటు మరో ముగ్గురం కలసి నీరు-చెట్టు కింద రూ.1.12 కోట్ల విలువైన పనులు చేశాం. రూ.2వడ్డీకి తెచ్చి పనులు చేశాం. ఇంకా 40లక్షలు రావాలి. అప్పుల బాధ తట్టుకోలేక రెండున్నర ఎకరాలు అమ్మి బాకీ తీర్చానని చెప్పాడు. రాష్ట్రంలో శాడిస్టు సిఎం కారణంగా ఎంతోమంది కాంట్రాక్టర్ల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. నీరు-చెట్టు పనులకు సంబంధించి తెలుగుదేశం పార్టీ న్యాయ పోరాటం చేసి చాలావరకు బిల్లులు రాబట్టగలిగింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లకు దాదాపు లక్షకోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రం మళ్లీ అభివృద్ధిబాటలో పయనించాలంటే ఈ దివాలాకోరు పాలనకు చరమగీతం పాడాల్సిందే.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం: **1770.7కి.మీ.**
నిన్న నడిచిన దూరం: **17.3 కి.మీ.**
**137వ రోజు పాదయాత్ర వివరాలు (25-6-2023):**
సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా):
సాయంత్రం
**4.00** – మేనకూరు శివారు క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
**4.30** – ఉడ్డిగుంట కండ్రిగ వద్ద స్థానికులతో సమావేశం.
**4.50** – గ్రద్దకుంట క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
**5.10** – తిమ్మాజీ కండ్రిగలో స్థానికులతో సమావేశం.
**5.50** – నాయుడుపేట గాంధీమందిరం సెంటర్ లో బహిరంగసభ, యువనేత లోకేష్ ప్రసంగం.
**7.00** – నాయుడుపేట టవర్ క్లాక్ వద్ద స్థానికులతో మాటామంతీ.
**7.05** – వెల్ కం సెంటర్‌లో స్థానికులతో మాటామంతీ.
**7.15** – దర్గా సెంటర్ లో స్థానికులతో మాటామంతీ.
**7.25** – ఆర్టీసి బస్టాండు అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్టీ సామాజికవర్గీయులతో భేటీ.
**8.25** – నాయుడుపేట తుమ్మూరు వద్ద స్థానికులతో మాటామంతీ.
**9.15** – మర్లపల్లి మిట్టలో స్థానికులతో సమావేశం.
**9.25** – మర్లపల్లిలో స్థానికులతో మాటామంతీ.
**10.10** – అన్నమేడు విడిది కేంద్రంలో బస.



## శత దినోత్సవాల రారాజు

33 సంవత్సరాలు వరుసగా శతదినోత్సవ చిత్రాలు కలిగిన ఏకైక హీరో శ్రీ నందమూరి తారక రామారావుగారు మాత్రమే. ఇతరులెవ్వరికీ సాధ్యం కాని, సాధించలేని అరుదైన రికార్డ్ ఇది.

– టి.డి.జనార్ధన్



## విజనరీ పాలనకు, విధ్వంసకుడి అరాచకానికి నిలువుటద్దం ఫ్యాక్స్ కాన్!

ఈ బస్సులో చిరునవ్వులు చిందిస్తున్నది ఫ్యాక్స్ కాన్ కంపెనీలో పనిచేస్తున్న నా చెల్లెళ్లు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నేను ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా చొరవతీసుకుని ఫ్యాక్స్ కాన్ ను శ్రీసిటీకి రప్పించాను. ఆ సంస్థ రూ.12,700 కోట్ల పెట్టుబడితో తమ యూనిట్ ను ఏర్పాటుచేసి, 14వేలమంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. ట్విస్ట్ ఏమిటంటే ఇదే కంపెనీ జగన్ రెడ్డి గారి జె-ట్యాక్స్ బెడద తట్టుకోలేక లక్షమందికి ఉద్యోగాలు కల్పించే మరో యూనిట్ కు ఇటీవల తెలంగాణాలో భూమిపూజ చేసింది. నీ ధనదాహానికి రాష్ట్రప్రజలు ఇంకా ఎంతమూల్యం చెల్లించుకోవాలి జగన్ రెడ్డీ?!

– నారా లోకేష్, (యువగళం పాదయాత్ర నుండి)

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### ఇరిగేషన్ మంత్రిగా...

24 ఫిబ్రవరి 1982 నుండి
20 సెప్టెంబర్ 1982 వరకు
మైనర్ ఇరిగేషన్
మంత్రిగా చేశారు
మన చంద్రన్న

– టి.డి. జనార్ధన్

చైతన్యరథం

# జగన్ కులం, మతం డబ్బే!



సూళ్లూరుపేట: జగన్ కులం, మతం డబ్బే... డబ్బు కోసం ఆయన ఎవరి ప్రయోజనాలనైనా తాకట్టుపెడతారని యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. వజ్జావారిపాలెం క్యాంప్ సైట్ లో పాస్టర్లతో యువనేత లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అందరూ ఒక మతాన్ని నమ్ముకుంటారు, మిగిలిన మతాలను గౌరవిస్తారు. కానీ జగన్ కులం, మతం మాత్రం క్యాషే. రాష్ట్ర విభజన ఆంధ్రులు కోరుకున్నది కాదు. కట్టు బట్టలతో మనల్ని బయటకి గెంటేశారు. లోటు బడ్జెట్ ఉన్నా ఎవరికి లోటు లేకుండా చంద్రబాబు గారు పరిపాలించారు. కులం, మతం, ప్రాంతం చూడకుండా చంద్రబాబు గారు అందరికీ సాయం అందించారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కానుక, పెళ్లి కానుక, జెరూసలేం యాత్ర కు సహాయం అందించారు. నెల్లూరు లో కమ్యూనిటీ హాల్ కట్టడానికి రూ.1.5 కోట్ల విలువ చేసే భూమిని సేకరించింది టీడీపీ. నెల్లూరు లో రూ.25 కోట్లు విలువైన స్థలాన్ని స్మశానం కోసం కేటాయించింది టీడీపీ ప్రభుత్వం. జగన్ పాలనలో పాస్టర్ల మీద దాడులు జరుగుతున్నాయి.

## జగన్ పాలనలో పాస్టర్లు కూడా బాధితులే!

జగన్ చేతిలో పాస్టర్లు కూడా బాధితులే. ఇండిపెండెంట్ చర్చి పాస్టర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. చర్చిల నిర్మాణానికి సహాయం అందించడం లేదు. కరోనా సమయంలో పాస్టర్లు అనేక ఇబ్బందులు పడ్డారు. వైసిపి ప్రభుత్వం ఆదుకోలేదు. ఆరోగ్య శ్రీ పథకాన్ని జగన్ నిర్వీర్యం చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే యూనివర్సల్ హెల్త్ స్కీం ప్రారంభిస్తాం. పాస్టర్ల కు హెల్త్ కార్డులు అందజేస్తాం. పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తామని జగన్ మోసం చేశాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాస్టర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి, దాని ద్వారా గౌరవ వేతనం అందజేస్తాం. పాస్టర్లు ఎవరి చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సంక్షేమ కార్యక్రమాలను అందజేస్తాం. టీడీపీ అధికారంలోకి ఉన్నప్పుడు కేవలం స్మశానాలు ఏర్పాటు చెయ్యడానికి టీడీపీ హయాంలో రూ.52 కోట్లు ఖర్చు చేసాం. మళ్ళీ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతులతో స్మశానాలు ఏర్పాటు చేస్తాం.

## చర్చిల నిర్మాణానికి సహాయం చేస్తాం

చంద్రబాబు గారు మొదటి సారి ముఖ్యమంత్రి అయిన నాటి నుండే చర్చిలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి సహాయం అందిస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చర్చిల నిర్మాణానికి సహాయం అందిస్తాం, కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తాం. ఏపి ని జగన్ పాత బీహార్ లా మార్చేశాడు. హత్య కి ఒక రేటు, రేప్ కి ఒక రేటు పెట్టాడు జగన్. జగన్ పాలన లో చర్చి పై వైసిపి జెండా ఎగరేసారు. పాస్టర్ల పై దాడులు జరిగాయి. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క పాస్టర్ పైన కానీ, చర్చి పైన కానీ దాడి జరగలేదు. హైదరాబాద్ మత ఘర్షణలు అరికట్టిన చరిత్ర టీడీపీ ది. టీడీపీ హయాంలో పెళ్లిళ్లు జరిపించడానికి శాశ్వత లైసెన్స్ ఇచ్చేవాళ్ళం. జగన్ వచ్చిన తరువాత ప్రతి మూడేళ్లకు లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలి అని నిబంధనలు పెట్టారు. టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే పాస్టర్లు పెళ్లిళ్లు నిర్వహించడానికి శాశ్వత లైసెన్స్ ఇస్తాం. ప్రత్యేక క్రైస్తవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తాం.

**ఇంఛార్జ్ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ...**



జగన్‌ని నమ్మి పాస్టర్లు మోసపోయారు. క్రిస్టియన్ సోదరులను జగన్ దగా చేసాడు. టీడీపీ హయాంలో చర్చిల నిర్మాణానికి సహాయం అందించాం. జగన్ పాలనలో ఒక్క రూపాయి కూడా కార్పొరేషన్ ద్వారా ఇవ్వలేదన్నారు.

## పాస్టర్లు తమ సమస్యలను తెలియజేస్తూ...

పాస్టర్ల కు హెల్త్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నాం. గుర్తింపు కార్డులు కూడా కావాలి. జగన్ గెలిచిన వెంటనే పాస్టర్ల కు గౌరవ వేతనం ఇస్తామని మోసం చేశారు. స్మశాన స్థలాలు లేక ఇబ్బంది పడుతున్నాం. కమ్యూనిటీ హాల్స్ లేక ఇబ్బంది పడుతున్నాం. పాస్టర్ ట్రైనింగ్ కోసం విద్యార్థులకు సహాయం చెయ్యాలి. ఇండిపెండెంట్ పాస్టర్ల కు జగన్ ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయం అందడం లేదు. చర్చిల నిర్మాణానికి సహాయం అందడం లేదు. జగన్ పాలనలో చర్చిల మీద దాడులు, పాస్టర్ల మీద దాడులు పెరిగిపోయాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాకు రక్షణ కల్పించండి.




గిరిజనులకు ఇచ్చిన హామీలు
ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

153 98.4% హామీల అమలు అంటే ఇదేనా?



ఎస్సీ & ఎస్టీ
ఎస్సీ, ఎస్టీ సంక్షేమం
❖ గిరిజనులకు ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి అందులో ప్రత్యేకంగా యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్ మరియు ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తాం.

నేడు
గిరిజనులకు ప్రత్యేక యూనివర్సిటీ, మెడికల్, ఇంజనీరింగ్ కాలేజ్ అన్న హామీ కాగితాలకే పరిమితం.

అటవీ భూములు, గనులపై జగన్‌రెడ్డికి ఉన్న ప్రేమ గిరిజనులపై లేదు

చైతన్యరథం

# సూళ్లూరుపేట నియోకజకవర్గంలో
# హోరెత్తిన యువగళం



- యువనేతపై ఉప్పొంగిన అభిమానం... దారిపొడవునా నీరాజనం
- సమస్యలు వింటూ... నేనున్నానని భరోసా ఇస్తూ ముందుకు!

సూళ్లూరుపేట: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తలు, అభిమానుల కేరింతలతో హెూరెత్తిపోయింది. అడుగడుగునా గజమాలలతో సత్కారం, బాణాసంచా మోతలు, పూలవర్షంతో యువనేతను ముంచెత్తారు. 136వరోజు యువగళం పాదయాత్ర వజ్జావారిపాలెం క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. తొలుత చర్చి ఫాదర్లతో సమావేశమైన లోకేష్ వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. అనంతరం సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో తనను కలిసేందుకు వచ్చిన వందలాది అభిమానులతో యువనేత ఓపిగ్గా ఫోటోలు దిగారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించిన లోకేష్‌కు దారిపొడవునా మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీస్తూ హారతులు పడుతూ నీరాజనాలు పలికారు. మాచవరం గ్రామంలో రైతులు యువనేత ఎదుట తమ గోడు విన్నిస్తూ 14 గ్రామాలకు జీవనాధారమైన భూములను కొందరు వైసిపి నేతలు ఒక ప్రైవేటు కంపెనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. లోకేష్ స్పందిస్తూ గ్రామస్తుల తరఫున జిల్లా కలెక్టర్, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖరాస్తానని, అవసరమైతే చట్టసభల్లో ఈ అంశాన్ని ప్రస్తావిస్తానని చెప్పారు. దళితులు, గిరిజనులు, వివిధ గ్రామాల ప్రజలు లోకేష్ ను కలిసి తమ సమస్యలు చెప్పుకున్నారు. మరికొద్ది నెలలు ఓపికపట్టాలని, రాబోయే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పి ముందుకు సాగారు. 136వరోజు యువనేత లోకేష్ 17.3 కి.మీ. పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1770.7 కి.మీ. మేర పూర్తయింది. ఆదివారం సాయంత్రం నాయుడుపేటలో నిర్వహించే బహిరంగసభలో యువనేత లోకేష్ ప్రసంగించనున్నారు.



### విజనరీ పాలనకు, విధ్వంసకుడి అరాచకానికి నిలువుటద్దం ఫ్యాక్స్ కాన్!

సూళ్లూరుపేట నియోజకవర్గం వజ్జావారిపాలెం వద్ద ఫ్యాక్స్ కంపెనీ ఉద్యోగులు ప్రయాణిస్తున్న బస్సువద్ద మహిళలతో ముచ్చటించిన యువనేత లోకేష్ సెల్ఫీ దిగుతూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ బస్సులో చిరునవ్వులు చిందిస్తున్నది ఫ్యాక్స్ కాన్ కంపెనీలో పనిచేస్తున్న నా చెల్లెళ్లు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో నేను ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిగా చొరవతీసుకుని ఫ్యాక్స్ కాన్ ను శ్రీసిటీకి రప్పించాను. ఆ సంస్థ రూ.12,700 కోట్ల పెట్టుబడితో తమ యూనిట్ ను ఏర్పాటుచేసి, 14వేలమంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. ట్విస్ట్ ఏమిటంటే ఇదే కంపెనీ జగన్ రెడ్డి గారి జె-ట్యాక్స్ బెడద తట్టుకోలేక లక్షమందికి ఉద్యోగాలు కల్పించే మరో యూనిట్ కు ఇటీవల తెలంగాణాలో భూమిపూజ చేసింది. నీ ధనదాహానికి రాష్ట్రప్రజలు ఇంకా ఎంతమూల్యం చెల్లించుకోవాలి జగన్ రెడ్డీ అంటూ నిలదీశారు.








## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### ఆసుపత్రికి వెళ్లవచ్చేలోగా ఇంటిజాగా ఆక్రమించారు!

ఇందిరమ్మ హయాంలో మాకు 2 సెంట్ల స్థలం ఇచ్చారు. అప్పటి నుండి ఆ స్థలం మా ఆదీనంలో ఉంది. ఇంటి అవసరాలకు ఆ స్థలం వినియోగించుకుంటున్నాం. గతేడాది మా అమ్మకు ఆరోగ్యం బాగోలేక తిరుపతి ఆసుపత్రికి తీసుకెళ్లాం. పది రోజులు పాటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చాం. ఆలోపే వలమాల నాగరాజు అనే వైసీపీ సానుభూతి పరుడు స్థలంలో వాళ్లదంటూ గోడ కట్టారు. వీఆర్వోకు ఫిర్యాదు చేయగా వచ్చి కొలతలు వేశారు. స్థలం మాదేనని కూడా చెప్పారు. అయినా గోడలు తొలగించలేదు.

- కొనతం కాంతమ్మ, తుమ్మూరు.

### చేసిన పనులకు బిల్లులు చెల్లించలేదు!

నీరు - చెట్టు కింద రెండు కోట్లకు పనులు చేశాను. కాల్వల్లో పూడిక తీత, చెరువు కట్టలు, కల్వర్టులు, డ్రైనేజీ వాల్స్ పనులు చేపట్టాను. ఎన్టీఆర్ హౌసింగ్ కింద 30 ఇళ్లు కూడా నిర్మించాను. సీసీరోడ్లు, బీటీ రోడ్లకు కోటిన్నరి ఖర్చుతో వేశాను. బిల్లుల కోసం కోర్టుకు వెళ్లగా ఆదేశాలిచ్చినా ఇంకా రూ.50 లక్షలు పెండింగులో ఉన్నాయి. బిల్లుల రాక అప్పులోల్లు గోల చేస్తున్న ప్రతిసారీ ఆత్మహత్య చేసుకోవాలనిపిస్తోంది.

- చిట్టేటి చెంచయ్య, వెంగమాంబపురం

### పనులు చేసిన పాపానికి భూమి అమ్మా!

నాతో పాటు మరో ముగ్గురు కలసి నీరు-చెట్టు కింద చెరువు కట్ట మరమ్మతులు, చెక్ డ్యాములు,కాల్వ మరమ్మతులు చేశాం. మొత్తం రూ.1.12 కోట్లు ఖర్చు అయింది. ప్రస్తుతం రూ.40 లక్షల బిల్లులు ఆగిపోయాయి. రూ.2 వడ్డీకి తెచ్చి పనులు చేపట్టాం. అప్పుల పోడు తట్టుకోలేక 2.5 ఎకరాలను అమ్మి అప్పులు చెల్లించాను.

- మునిరాజా, నెమళ్లపూడి.

### ఓటువేయలేదని పెన్షన్ తీసేశారు!

నా భర్త అనారోగ్యంతో 2011లో చనిపోయారు. 2012 నుండి నాకు వితంతు పెన్షన్ వస్తోంది. కానీ వైసీపీ వచ్చిన మొదటి నాళ్లలోనే పెన్షన్ తొలగించారు. టీడీపీకి ఓటేశానన్న కక్షతోనే నా పెన్షన్ తొలగించారు. మాకు ఎటువంటి ఆస్తులు కూడా లేవు. ప్రస్తుతం కూల్ డ్రింక్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నా

- జానా పద్మమ్మ, శ్రీరామ నగర్, నాయుడు పేట

# ఇంటింటికీ తాగునీటి కుళాయి

## తిరుమలపూడి ఎస్టీ కాలనీవాసులకు లోకేష్ హామీ





సూళ్లూరుపేట నియోజకవర్గం తిరుమలపూడి ఎస్టీ కాలనీవాసులు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో మాకు తాగునీటి సమస్య అత్యధికంగా ఉంది. మాలో చాలా మందికి ఇళ్లు లేవు. ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. మేము సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇప్పించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఎస్టీలకు చెందిన రూ.5355 కోట్ల నిధులను జగన్ ప్రభుత్వం దారిమళ్లించి తీరని ద్రోహం చేసింది. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపూడిలో ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. తిరుమలపూడి ఎస్టీకాలనీలో ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తాం.అటవీ చట్టాలకు లోబడి గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం.

### ముమ్మాయపాళెం గ్రామస్తులు

సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం ముమ్మాయపాళెం గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో శ్మశానానికి దారి లేక ఇబ్బందిపడుతున్నాం.శ్మశానవాటికను మౌలిక సదుపాయాలు కల్పించాలి. దళిత రైతులు సాగు చేసుకునేందుకు నీరు అందుబాటులో లేదు. పీడబ్ల్యూడీ చెరువు కట్టకు తూము ఏర్పాటు చేయాలి.సర్వే నంబర్ 302లో గిరిజనులు పండించే భూములకు పట్టాలు ఇప్పించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనలో వైసీపీ నేతలు శ్మశానాలను కూడా వదలడంలేదు.గత నాలుగేళ్లుగా దళితుల వద్ద 12వేల ఎకరాల అసైన్డ్ భూములను ప్రభుత్వం అన్యాయంగా లాగేసుకుంది.టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్మశానవాటికలకు రక్షణగోడలు నిర్మించి, సదుపాయాలు కల్పిస్తాం.పిడబ్ల్యుడి చెరువుకట్టకి తూము ఏర్పాటుచేసి, దళిత రైతుల భూములకు సాగునీరు అందజేస్తాం. అటవీచట్టాలకు లోబడి గిరిజనులు పండించే భూములకు పట్టాలిచ్చే అంశాన్ని పరిశీలిస్తాం.

### మాచవరం రైతులు

సూళ్లూరుపేట నియోజకవర్గం మాచవరం రైతులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామ పరిధిలోని మేత పోరంబోకు సర్వే నెం.207లో 263 ఎకరాల భూమి, సర్వేనెం. 226లో 136.7 ఎకరాల భూమి ఉంది.వైసిపి ప్రభుత్వం వచ్చాక కొందరు ఈ భూమిపై కన్నేశారు.ఎమ్మెల్యే నేతృత్వంలో గ్రామ సర్పంచ్ భర్త, మరికొందరు అధికారపార్టీ నాయకులు ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీతో కుమ్మక్కయి, వారిపేరిట కారుచౌకగా బదలాయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయితీలో తీర్మానం చేయకుండా రాత్రికి రాత్రే ఓజిలి ఎమ్మార్వో వద్ద పత్రాలు సిద్ధం చేసి కలెక్టర్ కు పంపించారు.ఈభూమిలో 51మంది దళితులకు ఏక్ సాల్ పట్టాలు, 18మందికి డికెటి పట్టాలు ఉన్నాయి.ఈ భూముల గుండానే తెలుగుగంగ కాల్వ ప్రవహిస్తోంది.చుట్టుపక్కల 14 గ్రామాల రైతులు పశు గ్రాసానికి ఈ భూమిపైనే ఆధారడి ఉన్నారు.ఇందులోనే ఒక భారీ గ్రావెల్ కొండ ఉంది. దానిపై కూడా అధికారపార్టీ నేతలు కన్నేశారు.ఈ భూములను అన్యాక్రాంతం చేసే ప్రయత్నాలపై మేము ఎమ్మార్వోను ప్రశ్నించగా, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైసిపి నేతలు మమ్మల్ని బెదిరించారు.దీనిపై మేము హైకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వం ఇప్పటివరకు కౌంటర్ దాఖలుచేయులేదు.కేసు వాపసు తీసుకోవాలని మమ్మల్ని ఫోన్లు చేసి రకరకాలుగా బెదిరింపులకు దిగుతున్నారు.ప్రస్తుతం ఎమ్మెల్యే సదరు కంపెనీ వారితో కుమ్మక్కయి తిరుపతి జిల్లా కలెక్టర్ పై తీవ్ర వత్తిడి తెస్తున్నారు.ఈ భూమిపైనే ఆధారపడి జీవిస్తున్న 14 గ్రామాల రైతులు, దళితులకు మీరు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాము.

నారా లోకేష్ మాట్లాడుతూ...

రాష్ట్రంలో గత నాలుగేళ్లుగా రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందనడానికి ఇంతకంటే ఏం నిదర్శనం కావాలి?14 గ్రామాల రైతులు, దళితులకు ఆధారంగా ఉన్న పోరంబోకు భూమిని కాపాడాల్సిన ఎమ్మెల్యేనే భూమిని ధారాదత్తం చేయాలని చూడటం దారుణం.మాచవరం భూముల వ్యవహారంపై జిల్లాకలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖరాస్తాం.ఈ విషయమై అవసరమైతే అసెంబ్లీ, కౌన్సిల్‌లో ప్రస్తావించి ప్రభుత్వాన్ని నిలదీస్తాం. ప్రజలంతా ఐకమత్యంగా ఉండి తిరగబడితే వైసిపి దొంగలు పారిపోవడం ఖాయం. వందలాది రైతులు, దళితులు చేస్తున్న న్యాయపోరాటానికి అండగా నిలుస్తాం.

### కోనేటిరాజుపాళెం గ్రామస్తులు

సూళ్లూరుపేట నియోజకవర్గం కోనేటిరాజుపాళెం గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.మా గ్రామంలోని సర్వే నంబర్ 22-1లో 6.13ఎకరాలు శ్మశానం నిమిత్తం వాడుకుంటున్నాం.సర్వే నెం.37-ఏలో 6.18ఎకరాలు కోనేరుమ తాగునీటి అవసరాల నిమిత్తం వాడుకుంటున్నాం.మేము వాడుకుంటున్న భూములు ఏపీఐఐసీ వారి పేరుమీద నమోదై ఉన్నాయి.పై భూములను గ్రామకంఠం భూములుగా అడంగళ్ లో మార్చి మాకు ఇబ్బంది లేకుండా చేయాలి.సర్వే నంబర్ 40-18ఏలో 1.14ఎకరాలు, 43-12ఏలో 0.67ఎకరాలు, 43-16ఏలో 0.38ఎకరాలు, 43-23ఏ లో 0.74ఎకరాల్లో ఎంతోకాలంగా ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నాం. ఈ భూముల్లో మాకు పట్టాలు ఇప్పించాలి.

నారా లోకేష్ స్పందిస్తూ...

రాష్ట్రంలో భూరక్ష సర్వే పేరుతో జగన్మోహన్ రెడ్డి లేని సమస్యలను సృష్టించి అందరినీ ఇబ్బందుల పాల్జేస్తున్నారు.దీర్ఘకాలంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉమ్మడి అవసరాలకు వాడుకుంటున్న భూములను రికార్డులు లేవనే నెపంతో కొట్టేసేందుకు వైసిపి నేతలు ఎత్తుగడలు వేస్తున్నారు.టిడిపి అధికారంలోకి వచ్చాక కోనేటిరాజుపాలెంలో గ్రామ అవసరాలకు కోసం వాడుకుంటున్న భూములను వారికే కేటాయిస్తాం. ఎంతోకాలంగా ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్న పేదలకు పట్టాలు అందజేస్తాం.









చైతన్యరథం



జనంతో మమేకం..

# యువగళం

























చైతన్యరథం

# దళితులపైకి వైసీపీ కాలకేయులను వదిలారు

- మాట్లాడుకుందాం రమ్మని పిలిచి దాడి చేస్తారా?
- దాడికి పాల్పడ్డవారిని విడిచిపెట్టి బాధితులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయం
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



రాష్ట్రంలోని జగన్‌రెడ్డి ప్రభుత్వం దళితులపైకి కాలకేయులను వదిలిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. వైసీపీ యువజన విభాగం నాయకులు కళ్లం హరికృష్ణారెడ్డి, మనోహర్‌రెడ్డి కలిసి కంతేరు దళితులపై దాడికి పాల్పడటం అమానుషమని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసీపీ నాయకులు అధికారాన్ని అడ్డంపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. మాట్లాడుకుందాం రమ్మని పిలిచి 30 మందితో మూకుమ్మడిగా దళితులపై దాడి చేస్తారా? కంతేరు పంచాయతీలో పారిశుధ్య పనులు చేయడమే దళితులు చేసిన తప్పా? ఇరు వర్గాలను పిలిచి శాంతి నెలకొల్పాల్సిన నాయకులు ఇలా పక్షపాతంగా వ్యవహరించడం ఎంత వరకు న్యాయం? దాడి చేసిన వారిని వదిలిపెట్టి దాడికి గురైన దళితులపై కేసులు పెట్టడం ఏంటి? వైసీపీ నేత కళ్లం హరికృష్ణారెడ్డి కాలకేయుల సంఘం అధ్యక్షుడిలా వ్యవహరిస్తున్నాడన్నారు. వైకాపాలో ఆకు రౌడీలు దగ్గర నుంచి బడా నేతలు వరకు ప్రజలపై దాడులు చేస్తూ హింసలకు పాల్పడుతున్నారు. జగన్‌రెడ్డి పాలనలో దళితులు రెండవ తరగతి పౌరుల్లా బతకాల్సిన దుస్థితి వచ్చింది. దళితులపై దాడి జరిగి 24 గంటలు అవుతున్న దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయకపోవడం దుర్మార్గం. వైసీపీ దళిత మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ దాడులు కనిపించడం లేదా? దళితులపై దాడులు జరుగుతుంటే వైసీపీ దళిత నాయకులు గుడ్డి గుర్రాలకు పళ్లు తోముతున్నారా? మారణాయుధాలతో అనంతపురంలో స్వైరవిహారం చేసిన నాడే హరికృష్ణారెడ్డిపై చర్యలు తీసుకుని ఉంటే దళితులపై దాడి జరిగేది కాదు. తాడేపల్లి ప్యాలెస్ లో హరికృష్ణారెడ్డి లాంటి విషపు నాగులను పాలు పోసి పోషిస్తున్నారు. వీరి ఆగడాలకు దళితులు బలవ్వాలా? కాలకేయుల పాలన నుంచి ఎప్పుడు విముక్తి కలుగుతుందా అని దళితులు వేచిచూస్తున్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# వైసీపీ నాయకులకు సింహస్వప్నంలా లోకేశ్

## రాయలసీమలో చేసింది పాదయాత్ర కాదు.. 'సాహసయాత్ర'

## మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



యువనేత నారా లోకేశ్ బాబు ప్రస్తుతం వైసీపీ నాయకులకు సింహస్వప్నంలా తయారయ్యారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. లోకేష్ పేరు తలుచుకుంటే వైసీపీ నాయకులకు నిద్ర పట్టడంలేదన్నారు. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో శనివారం లోకేష్ పాదయాత్ర శిబిరం దగ్గర సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ ప్రభంజనాన్ని చూసి వైసీపీ నాయకులు జడుసుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్.. లోకేశ్ ను పప్పు అన్నారు. లోకేశ్ పప్పు కాదు దుర్మార్గుల పాలిట నిప్పు అని రుజువు చేసుకున్నారు. రాయలసీమలో ముగ్గురు మాత్రమే తెలుగుదేశం ఎమ్మెల్యేలున్నారు, లోకేశ్ పాదయాత్ర ఫెయిల్‌అవుతుందని కారుకూతలు కూశారు. పాదయాత్రను రాయలసీమలో ఘనంగా విజయవంతం చేశారు. రాయలసీమ వైసీపీ నాయకుల గుండెల్లో లోకేష్ గుబులు పుట్టించాడు. రాయలసీమలో పోలీసుల పప్పులేం ఉడకలేదు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర వారానికి నాలుగు రోజులు విహార యాత్రలా సాగింది. రోజుకు పది కిలోమీటర్లు మాత్రమే పాదయాత్ర చేశాడు. జగన్ వారానికి 40 కిలోమీటర్లు మాత్రమే పాదయాత్ర చేస్తే.. లోకేశ్ వారానికి వంద కిలోమీటర్లు చేస్తున్నాడు. లోకేశ్ మీలా పీ.కే.లను పెట్టుకొని తప్పుడు ప్రచారాలు చేయలేదు. లోకేశ్ పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని సోమిరెడ్డి తెలిపారు. నెల్లూరు బ్యారేజ్‌ను టీడీపీ 90 శాతం చేసి 10 శాతం పనులు వైసీపీ చేతిలో పెడితే ఆ 10శాతం పని పూర్తిచేయడానికి మూడున్నర సంవత్సరాలు పట్టింది. సంగం బ్యారేజ్ 70శాతం టీడీపీ చేసి వైసీపీ చేతికిస్తే ఆ 30 శాతం పనులు చేయడానికి మూడున్నర సంవత్సరాలు పట్టింది. ఎస్ఎస్ కెనాల్ ఫారెస్టు క్లియరెన్స్ సమస్య ఉంటే వైసీపీ 250 కోట్లకు టెండర్లు పిలిపించి 15 శాతం పని జరిగాక రివర్స్ టెండర్ పేరుతో పనులను మూలన పడేశారు. నెల్లూరు సిటీలో 11 వందల కోట్ల డ్రైనేజ్ పనుల్లో టీడీపీ ప్రభుత్వం వెయ్యి కోట్లతో పనులు చేస్తే.. వైసీపీప్రభుత్వం వందకోట్ల పని పూర్తిచేయలేక పోయింది. టీడీపీ హయాంలో నెల్లూరు సిటీలో రూ.4,500 కోట్లతో రోడ్లు ఇతర పనులు చేశాం. ఈ 4సంవత్సరాల 2నెలల్లో మీరెంత ఖర్చు చేశారో తెలపాలి. 5 సంవత్సరాల్లో ఇరిగేషన్‌కు టీడీపీ ఎంత ఖర్చు చేసింది. వైసీపీ పాలనలో మీరెంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలి. టీడీపీ ప్రభుత్వం రూ.60వేల కోట్లు ఖర్చుపెడితే వైసీపీ ప్రభుత్వం రూ. 20 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదు. నీటిపారుదల శాఖను పడుకోబెట్టారు. వ్యవసాయ శాఖను నిర్వీర్యం చేసిన మీరా లోకేశ్ బాబు గురించి మట్లాడేది. వైసీపీ నాయకులు నెల్లూరు జిల్లాలో కొట్టుకు చస్తున్నారు. ఆ కోపం, బాధనంతా తెలుగుదేశం నాయకులపై చూపొద్దు. జగన్ గ్రాఫిక్ చేసినట్లు లోకేశ్ చేయటం లేదు. ప్రతి సభలోనూ జనం తండోపతండాలుగా వస్తున్నారు. యువగళానికి వచ్చే ప్రజలను లోకేశ్ ఎంతో ఆదరిస్తున్నారు. జగన్ పాదయాత్ర అంతా ఫ్యాషన్ షో. రాయలసీమలో లోకేశ్ చేసింది సాహసయాత్ర. లోకేశ్ పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి కారుకూతలు కూస్తున్నారు. లోకేశ్ అమెరికాలో చదివిన విద్యావంతుడు. ఒక ముఖ్యమంత్రికి మనవడు. ఒక ముఖ్యమంత్రికి కొడుకు. మంత్రిగా పనిచేశారు. ఐటీ పెట్టుబడులు తెచ్చారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కంపెనీలను తరిమేశారు. వైసీపీ నాయకులు నడిచే సిమెంటు రోడ్లు మొదలుకొని గ్రామాల్లోని ఎల్ ఈడీ బల్బుల వరకు లోకేశ్ ఒక మార్క్ వేసుకున్నారు. వైసీపీ నాయకులు గ్రామాలలో స్విచ్ బోర్డులు కూడా ఏర్పాటు వేసుకోలేక పోయారు. గ్రామాల్లో ఎల్ఈడీ బల్బులన్నా, సిమెంటు రోడ్లన్నా లోకేశ్ గుర్తుకొస్తారు. లోకేశ్ టీడీపీ హయాంలో పేదలకు అనేక మరుగుదొడ్లు కట్టించారు. ఐటీని డెవలప్ చేశారు. అది లోకేశ్ బ్రాండ్. షియర్ వాల్ క్నాలజీతో నెల్లూరులో టీడీపీ ప్రభుత్వం 17 వేల ఇళ్లు రెడీ చేస్తే.. నాలుగున్నర సంవత్సరాల్లో పేదలకు ఆ ఇళ్లను ఇవ్వకుండా వైసీపీ నాయకులు ఏం చేస్తున్నారని సోమిరెడ్డి ప్రశ్నించారు. వెంకటేశ్వరపురం, కొండ్లపుడి, అల్లీపురంలలో టిడ్కో ఇళ్లు పూర్తయ్యాయి. ప్రైవేటు అపార్టుమెంట్లలాగ కట్టిస్తే పేదలకు ఇవ్వడానికి వైసీపీకి మనసు రాలేదు. నెల్లూరు కార్పొరేషన్‌లో మేం ఏం చేశాం, మీరేం చేశారో వైట్ పేపర్ విడుదల చేయాలి. రాష్ట్రంలో ఇరిగేషన్‌కు మేం ఎంత ఖర్చు చేశాం, మీరెంత ఖర్చు చేశారో బయటికి తీయాలి. అధికారంలో ఉన్నవారికి ఇదేం పెద్ద పనికాదు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో చేతులు తడిపితే మాత్రమే ఇరిగేషన్ నుండి బిల్లులు వస్తున్నాయి. ఒక పెద్ద కాంట్రాక్టర్ ఒక మధ్యవర్తిని ఆశ్రయిస్తే తెలుగుదేశం టైంలో ఆగిపోయిన బిల్లు 30 శాతం లంచం తీసుకుని రిలీజ్ చేసినట్లు తెలిసిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వివరించారు.

# గందరగోళ విధానాలతో విద్యావ్యవస్థ నిర్వీర్యం: జవహర్



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతోందని టీడీపీ మాజీమంత్రి జవహర్ విమర్శించారు. ఉపాధ్యాయుల సర్దుబాటుతో విద్యావ్యవస్థను నడపాలనుకోవటం సరికాదని ఒక ప్రకటనతో జవహర్ హితవు పలికారు. డీఎస్సీలు నిర్వహించకుండా, ఉపాధ్యాయులు లేకుండా టోఫెల్ ఎలా సాధ్యమో చెప్పాలన్నారు. జగన్ ఆరంభ శూరత్వానికి బైజూస్ ఓ మచ్చుతునక అన్నారు. ఇంగ్లీషు మీడియంతో విద్యావ్యవస్థను గందరగోళానికి గురిచేసారన్నారు. పాఠశాలల విలీనంతో విద్యా వ్యవస్థ నాశనమయింది. జాతీయ నూతన విద్యావిధానం కేవలం జగన్‌కే పరిమితమైందన్నారు. నూతన విద్యావిధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. చర్చలు, సంప్రదింపులు లేకుండా వ్యవస్థను నిర్వీర్యం చేయలనుకుంటున్నారు. 3వ తరగతికి టోఫెల్ ఏ విధంగా ఉపయోగమో తెలుసా అన్నారు. ఎయిడెడ్ వ్యవస్థను పూర్తిగా మూసేశారన్నారు. కళాశాల విద్య కనుమరుగవుతోందన్నారు.

చైతన్యరథం

# ఈ కీచకపాలన దేని కోసం, ఎవరికోసం?

## రాష్ట్రంలో ఐదు నిమిషాలకో అత్యాచారం, పది నిమిషాలకో అఘాయిత్యం, అరగంటకో హత్య

## మోసకారి సంక్షేమంతో పేదల్ని రోడ్డున పడేశారు ◆ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దుర్మార్గాలకు నెలవుగా మార్చారని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం అత్యాచారాల్లో దేశంలోనే మన రాష్ట్రం రెండో స్థానంలో ఉందని చెప్పడం బాధాకరమన్నారు. గత ప్రభుత్వంతో పోల్చిచూస్తే శాంతిభద్రతల నిర్వహణ ఈ ప్రభుత్వంలో ఎంత అధ్వాన్నంగా ఉందో ఆ నివేదికను బట్టి అర్థమవుతోందన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలన దోచుకోవడం దాచుకోవడానికే తప్ప, ప్రజల్ని కాపాడటానికి కాదని తేలిపోయిందన్నారు. జగన్ జమానాలో దారుణాలు, దుశ్చర్యల్లో రాష్ట్రం చాలా గొప్ప పురోగతి సాధించిందని ఎద్దేవా చేశారు. అత్యాచారాల్లో 30శాతం, దాడుల్లో 15శాతం, ఆత్మగౌరవాన్ని అవమానించే సంఘటనలు 31శాతం వరకు ఈ ప్రభుత్వం హయాంలో పెరిగాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇప్పటి వరకు 52 వేలమంది మహిళలపై అఘాయిత్యాలు, ఇతరత్రా వేధింపులు జరిగాయి. 22,278 వరకు మిస్సింగ్ కేసులు నమోదైతే, 9మంది యువతులు, బాలికలపై యాసిడ్ దాడులు జరిగాయి. 32మంది మహిళలు సామూహిక మానభంగాలకు గురయ్యారు. ఇన్ని దారుణాలు జరగడానికి కారణం రాష్ట్రప్రభుత్వం, పాలకులే. విజయవాడలో కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీపై వైసీపీ మూకలు చేసిన దాడి అత్యంత కిరాతకమైంది. విశాఖపట్నంలో సొంతపార్టీ ఎంపీ కుటుంబసభ్యుల్ని కిడ్నాప్ చేస్తే స్పందించని ముఖ్యమంత్రి ప్రజల్ని ఏం కాపాడతాడు? ప్రజల్ని రక్షించడం అటుంచితే, ప్రభుత్వ విధానాల్ని, అధికారపార్టీ నేతల అవినీతిని ప్రశ్నించే వారిపై అకారణంగా తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. డాక్టర్ సుధాకర్ నుంచి జడ్జి రామకృష్ణ వరకు ప్రభుత్వ విధానాలను నిలదీసినవారిని ఏ విధంగా వేధించారో చూశాం. గుంటూరు జిల్లాలో దాదాపు 23మంది బీసీలను జగన్ ప్రభుత్వం బలి తీసుకుంది. ఇతర వర్గాలకు చెందిన 74మంది రాజకీయ హత్యలకు గురయ్యారు. జగన్ పరిపాలన కేవలం దోచుకోవడం దాచుకోవడానికే పరిమితమైంది తప్ప, ప్రజల్ని కాపాడేలా లేదు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో జరిగే దారుణాలకు అంతూపొంతూ లేకుండా పోయింది. ముఖ్యమంత్రి తాడేపల్లి నివాసం పక్కనే యువతిపై రెండేళ్ల క్రితం అత్యాచారం జరిగితే ఇంతవరకు నిందితుల్ని శిక్షించలేకపోయారు. సిగ్గులేకుండా, నిర్లజ్జగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి



రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చాడు.

### తెనాలి వైసీపీ శాసనసభ్యుడి వీరంగం దేనికి సంకేతం?

తెనాలి వైసీపీ శాసనసభ్యుడు ఎన్నికలొస్తే తఢాకా చూపిస్తాను అని ఇప్పుడే ఎందుకు హూంకరిస్తున్నాడు? కన్నుమూసి, తెరిచేలోపే ఎన్నిక అయిపోతుంది అని అనడం దేనికి సంకేతం? ఎన్నికల్లో ప్రజల్ని భయపెట్టి, వారి ఓట్లు మీరు వేసుకొని గెలవాలనుకుంటున్నారా? రాష్ట్రంలో జరిగే దారుణాలను సమర్థించేలా అంతా బాగుందని, శాంతిభద్రతలు భేషుగ్గా ఉన్నాయని డీజీపీ చెప్పడం సిగ్గుచేటని ఆలపాటి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబు ఇంటిపై దాడికి యత్నించడం, ఆయన బస్సుపై చెప్పులు, కర్రలు విసిరినప్పుడే రాష్ట్ర పోలీస్‌శాఖ శాంతిభద్రతలను ఎంత బాగా కాపాడుతోందో ప్రజలకు అర్థమైంది. ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా రాష్ట్రంలో 5 నిమిషాలకో అత్యాచారం, పది నిమిషాలకో అఘాయిత్యం, అరగంటకో హత్య జరుగుతున్నాయి? ఇలాంటి దుర్మార్గపు పాలన దేనికోసమో, ఎవరి కోసమో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. మోసకారి సంక్షేమంతో పేదల్ని మరింత పేదల్నిచేస్తూ, యథేచ్ఛగా విచ్చలవిడిగా సాగిస్తున్న దోపిడీని మరింత పెంచుకోవడానికి, లూటీ చేసిన సొమ్ముని జాగ్రత్త చేసుకోవడానికి ఇంత దుర్మార్గపు పాలన సాగిస్తున్నారా? సొంత తల్లి, చెల్లే రక్షణ కోసం పరాయి రాష్ట్రానికి వెళ్లారంటే, ముఖ్యమంత్రి రాష్ట్రంలో శాంతిభద్రతల్ని ఎంత బాగా అమలు చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చునని ఆలపాటి విమర్శించారు. బాబాయ్‌ని చంపినవారిని శిక్షించలేని ముఖ్యమంత్రి ప్రజల్ని రక్షిస్తారా? వైసీపీ దుర్మార్గులు హత్యలు, అత్యాచారాలు, సజీవ దహనాలకు పాల్పడుతుంటే, ముఖ్యమంత్రి డబ్బిచ్చి ఉద్యోగాలు ఎరవేసి బాధిత కుటుంబాల నోరు మూయిస్తున్నారన్నారు.

నిత్యం రాష్ట్రంలో ఏదో ఒక మూల హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా ముఖ్యమంత్రిలో కించిత్ చలనం లేదు. బాపట్ల జిల్లాలో బాలుడిని సజీవ దహనం చేస్తే డబ్బులిచ్చి, ఉద్యోగాలిచ్చి కుటుంబసభ్యుల నోరు మూయించాలని ప్రయత్నిస్తారా? రాష్ట్రాన్ని గంజాయివనంగా మార్చబట్టే ఏపీలో అత్యాచారాలు, హత్యలు ఎక్కువైంది నిజం కాదా? యువత మద్యం, గంజాయి మత్తులో విచక్షణ కోల్పోయి పశువులకంటే హీనంగా ప్రవర్తిస్తుంటే, ప్రభుత్వం, పాలకులు మాత్రం ఎవరేమైపోతే మాకేంటి మాకు కావాల్సింది డబ్బే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అసాంఘిక శక్తులకు రాష్ట్రాన్ని అడ్డాగా మార్చి, శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తున్న ఘనత ఈ ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి తాను మాత్రం పరదాల మాటున, పోలీసుల పహారాలో దర్జాగా తిరుగుతూ, ప్రజల్ని మాత్రం గాలికి వదిలేశారన్నారు. సామాన్యులు న్యాయం కోసం పోలీసుల్ని ఆశ్రయిస్తే వారికి కీచకపర్వాలే ఎదురవుతున్నాయి. తమిళనాడు వాళ్లు బంగారం పోయిందని ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కువెళ్తే, అక్కడి పోలీసులు మహిళపై కీచకపర్వానికి పాల్పడ్డారు. ఇంతకంటే దుర్మార్గం, ఇంతకంటే కిరాతకం మరోటి ఉంటుందా? రాష్ట్రంలో జరిగే సంఘటనలు చూస్తుంటే, జగన్మోహన్ రెడ్డికి అసలు మనసుందా.. ఆయన మనిషిగానే ఆలోచిస్తున్నారా అనే సందేహం కలుగుతోందని ఆలపాటి అన్నారు. ప్రజలతోపాటు, ప్రతిపక్షాలను, తనకు గిట్టని రాజకీయనేతల్ని కూడా జగన్ నిర్దాక్షిణ్యంగా వేధిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కీలక నేతలపై పెట్టిన తప్పుడు కేసులే అందుకు నిదర్శనం. నెల్లూరులో సామూహిక అత్యాచారం, పులివెందులలో దళితయువకుడి హత్య, విజయనగరంలో వ్యాపారి కళ్లల్లో కారం కొట్టి 50లక్షలు దోచుకోవడం, ఏలూరులో యువతిపై యాసిడ్ దాడి, బాపట్ల జిల్లాలో బాలుడి సజీవదహనం... వంటి ఘటనలు రాష్ట్రప్రజలకు రక్షణలేదు అనడానికి ప్రబల నిదర్శనాలు. ఇలాంటి దురాగతాలపై పోలీసులు, పాలకులు వ్యవహరిస్తున్న తీరుచూస్తే, రాష్ట్రంలో న్యాయానికి, ధర్మానికి, చట్టానికి స్థానం లేదని చెప్పక తప్పదు. ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా, ల్యాండ్, శాండ్ మాఫియా, గంజాయి, మాదక ద్రవ్యాల మాఫియాతో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా మంటగలిశాయి. ప్రభుత్వం, పాలకులు ఇదేవిధంగా పేట్రేగితే ప్రజాబలం ముందు పలాయనం చిత్తగించి రాష్ట్రాన్ని వదిలిపెట్టిపోక తప్పదని ఆలపాటి హెచ్చరించారు.

# కంతేరులో దళితులపై వైసీపీ దాడి దుర్మార్గం

**ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదు ?**
**జగన్‌ని గద్దెనెక్కించిన దళితులే వచ్చే ఎన్నికల్లో దించేందుకు సిద్ధంగా ఉన్నారు**
**- నక్కా ఆనందబాబు**

కంతేరులో దళితులపై వైసీపీ దాడి దుర్మార్గమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. ఆర్థిక నేరగాళ్ల నుంచి ఆకురౌడీల వరకు అంతా వైసీపీలోనే ఉన్నారని శనివారం ఒక ప్రకటనలో ఆనందబాబు పేర్కొన్నారు. కళ్లం హరికృష్ణా రెడ్డి వార్డ్ మెంబర్ ఎక్కువ, పోలింగ్ ఏజెంట్‌కి తక్కువ. అలాంటి ఆకురౌడీలు రాష్ట్రంలో స్వైర విహారం చేస్తూ దళితులపై దాడులకు దిగుతున్నారు. మాట్లాడుకుందాం రమ్మని పిలిచి గుంటూరు జిల్లా కంతేరులో దళితులపై దాడి చేస్తారా అని ఆనందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడికి పాల్పడ్డవారిని విడిచిపెట్టి బాధితులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. దళితులపై జరిగిన దాడులపై ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదు? హరికృష్ణారెడ్డిని ఇంత వరకు అరెస్ట్ చేయకపోవడం ఏంటి? నిజాం పాలనలో కూడా జరగని ఘోరాలు వైసీపీ పాలనలో దళితులపై జరుగుతున్నాయి. వైసీపీ దళిత మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఈ దాడులు కనిపించడం లేదా? మారణాయుధాలతో అనంతపురంలో స్వైరవిహారం చేసిన నాడే హరికృష్ణారెడ్డిపై చర్యలు తీసుకుని ఉంటే దళితులపై దాడి జరిగేది కాదు. దళితులపై దాడి చేసినవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. గత ఎన్నికల్లో జగన్‌ని గద్దెనెక్కించిన దళితులే వచ్చే ఎన్నికల్లో జగన్ గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆనందబాబు హెచ్చరించారు.



# జగనన్న సురక్ష కాదు, రైతన్న సురక్ష కావాలి

తానూ సురక్షితంగా ఉండటం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు సియుం జగన్‌రెడ్డి. ఎంత సేపు ఏ పథకం ద్వారా. ఏ కార్యక్రమం ద్వారా ప్రజలను మోసం చేసి రాజకీయ లబ్ధి పొందాలన్న ద్యాశే తప్ప. ఖరీఫ్ ఆరంభమై నెలరోజులు అవుతున్నా సరైనా వర్షాలు లేక అదును పోతుందని రైతులోకం ఆందోళన చెందుతుంటే వర్షా భావ పరిస్థితులను కనీసం సమీక్ష చెయ్యలేదు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి. మీ పరిపాలనలో ప్రజలు సురక్షితంగా ఉండటం కూడానా జగన్ గారు? మీ పాలనలో ఏ వర్గాన్ని సురక్షితంగా వుంచారు? మీకు సురక్ష అన్న పదానికి అర్థం తెలిస్తే నాలుగేళ్లుగా ఈ విధమైన చెత్తపరిపాలన సాగిస్తారా? మీరు చేపట్టాల్సింది జగనన్న సురక్ష కాదు. కష్టాల్లోవున్న రైతన్నను ఆదుకోవడానికి సురక్ష కార్యక్రమం చేపట్టాలి. జూన్ మాసం పూర్తీ అవుతున్నా సరైన వర్షాలు లేక ఖరీఫ్ సేద్యానికి అదను పోతుందని అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. కళ్ల నిండా ఆశలు నింపుకొని విత్తనం వెయ్యడం కోసం ఎదురు చూస్తున్నారు. రెండు రోజులుగా అక్కడక్కడా కొద్దీ పాటి వానలు పడినా, వాస్తవ పరిస్థితులు భయంకరంగా ఉన్నాయి. వ్యవసాయ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌కి ఖరీఫ్ ప్రధానమైనది కావడంతో రైతులు అదును పోతుందని ఆదుర్దా పడుతున్నారు. రాష్ట్రమంతా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ మొదటి వారంలో వర్షాలు పడితే రాయలసీమలో వేరుశనగ, కోస్తాలో పత్తి, పెసర, నువ్వు, కంది వంటి ఇతర మెట్ట పంటలు అధిక విస్తీర్ణంలోసాగు అవుతాయి. ఈ ఏడాది జూన్ మాసం దాటిపోతున్నా ఇప్పటికీ సరైనా వర్షాలు పడకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. గతేడాది అనుకూలంగా వర్షాలు పడినా ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణంలో ఆరు లక్షల ఎకరాల్లో విత్తనం పడ్డాక బీడు పడ్డాయి భూములు. రబీలోనూ పది లక్షల ఎకరాల్లో పంటలు వెయ్యలేదు. వాతావరణం అనుకూలంగా ఉన్న సమయంలో సాగు విస్తీర్ణం ఈ విధంగా పడిపోతే ఈ ఏడాది వర్షాభావం వల్ల ఎన్ని లక్షల ఎకరాలు బీడు భూములుగా మారనున్నాయో చెప్పలేని పరిస్థితి. వర్షాభావ పరిస్థితులను అంచనావేసి రైతులకు ఏఏ పంటలు వేస్తే అనుకూలాంగా ఉంటుందో... అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏనాడైనా సమీక్షించారా? గత ఏడాది ఏపీలో సాగువిస్తీర్ణం గణనీయంగా తగ్గినా ఇప్పటి వరకు ప్రభుత్వం అందుకు తగిన కారణాలు అన్వేషించక పోవడం బాధాకరం. ప్రస్తుతం ఖరీఫ్ సేద్యానికి కావాల్సిన పెట్టుబడి సాయం, ఇన్‌పుట్ సబ్సిడీ రుణాలు



కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వ్యవసాయ రంగంలో ప్రమాదఘంటికలు మోగిస్తున్నా జగన్‌రెడ్డి ప్రభుత్వం మాత్రం వ్యవసాయం ఘనం అంటూ గొప్పలు చెప్పుకొంటున్నారు. రాజకీయ ప్రణాళికాలే తప్ప రైతు ప్రణాళికలు తెలియవు జగన్ రెడ్డికి. ప్రభుత్వం అసలు ఈ ఏడాది ఖరీఫ్ సన్నద్ధతపై దృష్టి పెట్టి రైతన్నను రక్షించే కార్యక్రమం చేపట్టకుండా తమను రక్షించు కొనే కార్యక్రమాలు చేపదుతున్నది. ఖరీఫ్ సన్నద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం అంతగా ప్రాధాన్యత ఇచ్చినట్లు కనపడటం లేదు. పంట వేయాలంటే రైతులకు కావాల్సినవి అదునకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, రుణాలు, సాగునీరు. వర్షాలు పడలేదు కాబట్టి సరిపోయింది. లేకపోతే రైతులు విత్తనాల కోసం పరుగులు తీయాల్సి వచ్చేది. రాయితీ వేరుశనగ విత్తన పంపిణీని ఏదో విధంగా మమ అనిపించారు. వరి, ఇతర పంటలదీ ఆదే తీరు. గత ఏడాది నకిలీ. కల్తీపత్తి, మిర్చి విత్తనాలు, మిరప నారుతో, రైతులు తీవ్రంగా నష్టపోయారు. వారికి నష్ట పరిహారం అందలేదు. నకిలీ విత్తనాలు రైతులకు శరాఘాతంగా మారాయి. ఈ ఏడాది ఖరీఫ్ మొదలు కాకముందే అనేక చోట్ల నకిలీ విత్తనాలను సీజ్ చేసినట్లు సమాచారం. నకిలీ విత్తనాలు గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడంలో క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా విఫలం చెందారు. సబ్సిడీపై రైతులకు ప్రభుత్వమే విత్తనాలు ఇవ్వాల్సి ఇవ్వకపోవడంతో... రాష్ట్రంలో పలుచోట్ల ప్రైవేటు వ్యాపారులు నకిలీ విత్తనాలు రైతులకు అందగడుతున్నారు. మరోవైపు పురుగు మందుల అక్రమాలు. నకిలీ పురుగు మందులు మార్కెట్‌లో 30 శాతం వరకు ఉన్నట్లు సమాచారం. నకిలీ విత్తనాలను లక్షల రూపాయలకు విక్రయించే విత్తన వ్యాపారులపై ప్రభుత్వ నియంత్రణ లేదు. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న జగన్ ప్రభుత్వం చెబుతున్నప్పటికి ఎక్కడ నకిలీ వ్యాపారులపై చర్యల తీసుకున్న దాఖాలాలు లేవు. రైతుల కష్టాన్ని కల్తీ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ, కల్తీ విత్తనాల తయారీదారులపై చర్యలు తీసుకుని నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి చూస్తుంది. నకిలి కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతు భరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏం చేస్తున్నాయో తెలియదు. రైతులకు కావాల్సిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అందించకపోవడం సమస్యగా మారింది. ప్రముఖ సంస్థల పేర్లతో, అదే ప్యాకింగ్‌లో నకిలీ విత్తనాలను రైతులకు విక్రయిస్తున్న ఘటనలు ఎన్నో వెలుగు చూస్తున్నాయి. కేలండర్ ప్రకారం కాల్వలకు నీళ్లొదులుతున్నామని చేతులు దులుపుకుంటున్నారు. గోదావరి, కృష్ణా డెల్టాల్లో కాలువల పరిస్తితి ఎంత అధ్వాన్నంగా వుందో చెప్పలేము. మరమ్మతుల్లేక కాల్వల్లో తగినంత నీరు పారడం లేదు. రిపేర్లు లేక చిన్న వానలకే డ్రైన్లు పొంగి పొలాలపై పడుతున్నాయి. సాగునీటి కాల్వల్లో గుర్రపు డెక్క పెరిగిపోయి నీరు ముందుకు సాగక కాలువ చివరి భూములకు సాగునీరు అందటం లేదు. గతంలో చిన్న,చిన్న మరమ్మత్తు పనులు సాగునీటి సంఘాలు చేసే వారు. నాలుగేళ్ళ సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా ఆ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. నాలుగేళు _గా కాలువల్లో తూటుకాడ తొలగించిన నాధుడు లేడు. నీటిపారుదల వ్యవస్థ డెల్టాలో అస్తవ్యస్తమైంది. అట్లాగే ప్రభుత్వం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలే సర్వరోగ నివారిణిగా చెప్పుకొన్నా... ఆర్‌బికెలలో అదునుకు రైతులకు కావాల్సిన ఎరువులు దొరకని దుస్థితి. ఆర్‌కెబిలలో ధాన్యం కొనుగోళ్లు నామ మాత్రమే జరిగినా... పండిన ధాన్యం మద్దతు ధరకు అమ్ముకోలేని దైన్యం. దొరకని ఎరువులు, ఎగబాకిన ధరలు, పెరిగిపోతున్న రైతుల అప్పులు, పంట విరామం. దక్కని గిట్టుబాటు ధరలతో బావురుమంటుంది రైతాంగం. రాష్ట్రంలోని సాగుదారుల్లో 82 శాతం సన్న, చిన్నకారు రైతులున్నారని ప్రభుత్వమే ప్రకటించింది. అందులో వాస్తవ సాగుదారులైన కౌలు రైతులే 70శాతం ఉన్నారన్నది వాస్తవం. వీరికి ప్రభుత్వం నుంచి ఆశించినంతగా సాయం అందడం లేదు. బ్యాంకు రుణాల లక్ష్యాలు వందకు వంద శాతం అందించామంటున్నా... కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. అకాల వర్షాల బారిన పడ్డ రైతుల్లో చాలా మందికి పరిహారం దక్కలేదు. రైతు భరోసా చాలా మందికి పడలేదు. కనీసం రాయితీలు వర్తిస్తాయన్న భరోసా కూడా లేదు. అరకొరగా పంట రుణాలు, నామమాత్రంగా ఇన్‌పుట్ సబ్సిడీలు ఇస్తున్నా పంట సాగుదారు హక్కు పత్రం(సీసీఆర్సీ), ఈ-క్రాప్ లేకపోతే కౌలురైతులకు ప్రభుత్వ లబ్ధి అందకుండా పోతోంది. విపత్తులు వచ్చినా, పంట ఉత్పత్తులకు మద్దతు ధర లేకపోవడం. కౌలుదారులందరికీ గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు అందకపోవడం. రూ.లక్షపైన రుణాలకు పావలా వడ్డీ వర్తించకపోవడం. సహకార సంఘాల్లో రీషెడ్యూల్ తప్ప కొత్త రుణాలివ్వకపోవడం, కౌలురైతులు అధిక వడ్డీలకు అప్పులు చేసి. పంటలకు పెట్టుబడి పెట్టడం, కరువు, ప్రకృతి వైపరీత్యాలు ఆర్థిక సమస్యలతో కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. వర్షాభావ పరిస్థితుల ప్రమాదాన్ని ఎదుర్కోవడం పై దృష్టి నిలవాలి. కావునా జగన్ రెడ్డి చేపట్టాల్సింది జగనన్న సురక్ష కాదు. కష్టాల్లోవున్న రైతన్న సురక్ష చేపట్టాలి. ప్రజల తలరాతలు మారుస్తానని ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన జగన్... పరిపాలనపై నాలుగేళ్ళ గడిచే సరికి ప్రజల భ్రమలు తొలగిపోయాయి. రైతుల, ప్రజల శ్రేయస్సు పట్టించుకోకుండా జనాకర్షక పథకాలతో, ఓటు బ్యాంకు రాజకీయాలతో పబ్బంగడుపు కొంటున్నారు. ప్రజలకు వర్తమానమే కాదు. భవిష్యత్ కూడా లేకుండా చేసిన జగన్మోహన్‌రెడ్డిని ఏ సురక్షా కాపాడలేదని గ్రహిస్తే మంచిది.



చైతన్యరథం

# కదిలే పసుపు కెరటాలు

**★జోరుగా భవిష్యత్‌కు గ్యారంటీ చైతన్య రథయాత్రలు ★ పెద్ద సంఖ్యలో పాల్గొన్న నేతలు, కార్యకర్తలు**

**జోన్-1లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం జోన్ -1 కు సంబంధించి అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని నర్సీపట్నం నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామంలో చైతన్య యాత్ర ప్రారంభమైనది. రాచపల్లి జంక్షన్ దగ్గరలో ఉన్న కామేశ్వరమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నాతవరం మండలం, డి. ఎర్రవరం గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్నారు. ఎన్టీఆర్ టిట్కోగ్రూప్ హౌసింగ్ వద్ద సెల్ఫీఛాలెంజ్ చేశారు. అనంతరం నర్సీపట్నం మున్సిపాలిటీలో బంగార్రాజు థియేటర్ ఎదురుగా జరిగిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొన్నారు. గొలుగొండ మండలం, ఎల్లవరం గ్రామంలో రచ్చబండ నిర్వహించి మేనిఫెస్టోలోని పథకాలు గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కూన రవికుమార్, ప్రతిభ భారతి, బుద్ధా నాగజగదీశ్వరావు , వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, బండారు సత్యనారాయణమూర్తి, వేపాడ చిరంజీవి ,పల్లా శ్రీను, పప్పల చలపతిరావు, పి వి జి కుమార్, పైలా ప్రసాద్, పుచ్చ విజయకుమార్, బత్తుల తాతయ్య బాబు ,కేఎస్ ఎన్ రాజు, ప్రగడ నాగేశ్వరరావు, కోళ్ల లలిత కుమార్, కోరాడ రాజబాబు, గవిరెడ్డి రామానాయుడు, కోట్ని బాలాజీ, దూల్ రంగనాయకులు, లాలం కాశీ నాయుడు పాల్గొన్నారు.

**జోన్-2లో..**

టిడిపి జోన్-2 పరిధిలో ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో శనివారం నాడు కొయ్యలగూడెం నుండి బయ్యనగూడెం, నరసన్నపాలెం మీదుగా వై జంక్షన్ లోని దండమూడి రామలక్ష్మి కళ్యాణమండపం వరకూ చైతన్య రథయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ పాలనలో అక్రమాలు, అరాచకాలు అడ్డూ, అదుపూ లేకుండా ఉందని మండిపడ్డారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి అందరం సమిష్టిగా పని చేద్దామన్నారు. టీడీపి మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోతో వైసీపీ గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని అన్నారు. సూపర్ సిక్స్ లాంటి పథకాలను ఇంటింటికీ ప్రచారం చేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం రాష్ట్ర విభజనలో కీలకపాత్ర పోషించిందన్నారు. బటన్ నొక్కడాలు తప్ప జగన్ పాలనలో ప్రగతి లేదన్నారు. నాలుగేళ్లలో ఒక్క ప్రెస్ మీట్ పెట్టలేని అనామక ముఖ్యమంత్రి జగన్ అని మండిపడ్డారు. శాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా రాష్ట్రాన్ని పాలిస్తున్నాయన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్న సిఎం జగన్ అని మండిపడ్డారు. నాకు మీడియా లేదని జగన్ చెప్పడాన్ని తప్పుబట్టారు. సాక్షి టివి, పేపర్ నీ భార్య నడపడం లేదా అని జగన్ రెడ్డిని నిలదీశారు. చంద్రబాబు జగన్ పాలనపై రాజీ లేని పోరాటం చేస్తున్నారని, లోకేష్ యువగళంతో ప్రజలలో చైతన్యం తెస్తున్నారని చెప్పారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా జనంలోకి వచ్చి వైసీపీ అక్రమాలను ఎండగడుతున్నారని

పసుపు సైనికులం.. అదరం, బెదరం.. అనేలా తెలుగుదేశం కార్యకర్తల హంగామాతో పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో చైతన్య రథయాత్రలు రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీడీపీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలపై ఎక్కడికక్కడ సభలు, చిన్నపాటి సమావేశాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఈ యాత్రలు జరిగాయి.

అన్నారు. అబద్ధాల మంత్రులు రోజుకొకరు రోడ్డెక్కి చంద్రబాబును, లోకేష్ బాబును, పవన్ కళ్యాణ్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని, వీళ్ళందరికీ సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మార్గదర్శకత్వం చేస్తున్నారని విమర్శించారు.

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ టిడిపి పాలనలో ఏపీ అంటే ఏ ఫర్ అమరావతి, పి ఫర్ పోలవరం అనే ఖ్యాతి తెచ్చారని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో అమరావతి అట్టడుగు పోయిందని, పోలవరంను గోదావరిలో ముంచేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రతీ సోమవారం పోలవారంగా మార్చి సమీక్షలతో ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు తీయించారని చెప్పారు. టిడిపి హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పనులు పూర్తి చేస్తే, వైసీపీ పాలనలో 2 శాతం కూడా పనులు జరగలేదన్నారు. చంద్రబాబు పాలనలో పారదర్శకంగా ప్రజలకు బస్సులలో తీసుకెళ్ళి చూపించామని గుర్తు చేశారు. ఇటీవల పోలవరం ప్రాజెక్టును మాజీ నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో పాటు జిల్లా ప్రజాప్రతినిధులు సందర్శించడానికి వెళుతుంటే పోలీసులతో అడ్డుకోవడాన్ని నిమ్మల తప్పుబట్టారు. పోలవరం పాకిస్థాన్ లో ఉందా? ఆఫ్ఘనిస్తాన్ లో ఉందా? అని ప్రశ్నించారు. హైదరాబాద్ ఐఐటీ నిపుణులు పోలవరంను సందర్శించి 2020 ఆగస్టు వరదలకు డయాఫ్రం వాల్ దెబ్బతిందని చెబితే దానిని వైసీపీ ప్రభుత్వం దాచి పెట్టిందన్నారు. టిఎంసికి, క్యూసెక్కుకు తేడా తెలియని ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబుకు గంట, అరగంట గురించి మాత్రమే తెలుసునని ఎద్దేవా చేశారు. పోలవరం పూర్తి చేసుకోవాలంటే మళ్ళీ చంద్రబాబును సిఎం చేసుకోవాలని కోరారు. మెట్ట ప్రాంత రైతాంగానికి డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీని వైసీపీ ప్రభుత్వం ఎత్తివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. గతంలో కట్టెల పొయ్యిలతో ఇబ్బంది పడుతున్న మహిళలను ఆదుకోవాలని దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు గ్యాస్ సిలెండర్ కొనలేని స్థితిలో ఉన్న మహిళల కోసం అదే దీపం పథకం కింద ఏటా మూడు సిలిండర్లు ఇస్తామని ప్రకటించారని ఆయన తెలిపారు. టిడిపి మినీ మేనిఫెస్టోలో చంద్రబాబు హామీల గురించి ఆయన వివరించారు. మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు.

సభకు అధ్యక్షత వహించిన ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పోలవరం

11లో











చైతన్యరథం

# కదిలే పసుపు కెరటాలు

(10వ పేజి తరువాయి)

నిర్జీవమైందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు పాలనలో పోలవరం 72 శాతం పూర్తయ్యిందని, వైసీపీ అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టు తలరాతను రివర్స్ చేశారని ఆయన ఆరోపించారు. నీటిపారుదల గురించి అవగాహన లేని అనిల్ కుమార్, అంబటి రాంబాబుల మంత్రిత్వం పోలవరం ప్రాజెక్టుకు శాపంగా మారిందన్నారు. పోలవరం పూర్తి చేసుకోవాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏలూరు మాజీ ఎంపి మాగంటి బాబు మాట్లాడుతూ చంద్రబాబును మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకే క్రియాశీలక రాజకీయాలలో కొనసాగుతున్నానని చెప్పారు. జగన్ ఒక్క ఛాన్సే అడిగాడని, రెండోసారి అతనికి ఓటేయాల్సిన అవసరం లేదని చెప్పారు. 175 సీట్లలో 175 సీట్లు టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. పోలవరం టిడిపి ఇంఛార్జి బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు, ఛార్జీలు పెంచి బాదుడే బాదుడు చేశారని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అడిగిన జగన్ ప్రజలను మోసగించడంతో ఇదేంఖర్మ అని తలలు పట్టుకుంటున్నారని చెప్పారు. పోలవరం నిర్వాసితులు వైసీపీ ప్రభుత్వ విధానాల కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాలపురం టిడిపి ఇంఛార్జి మద్దిపాటి వెంకట్రాజు మాట్లాడుతూ చంద్రన్న ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ తీసుకు వెళదామని చెప్పారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో మనపై దాడులు చేశారు... హత్యలు చేశారు.. ఆస్తులు లాక్కున్నారు.. మన తల్లిలాంటి భువనేశ్వరమ్మను అవమానిస్తూ రాష్ట్ర శాసనసభను కౌరవసభగా మార్చారని మండిపడ్డారు. తిరిగి ముఖ్యమంత్రిగా గౌరవసభ చేసి సభలో అడుగు పెడతానని శపథం చేసిన చంద్రన్నకు అండగా నిలబడదామని పిలుపునిచ్చారు. యువనేత లోకేష్ తలపెట్టిన యువగళం పాదయాత్ర రాయలసీమలో విజయవంతమైందన్నారు. నాలుగేళ్లు అన్నీ ఓర్చుకుని నిలబడ్డాం.. పసుపు సైనికుడు తిరగబడితే ఎలాఉంటుందో 2024 ఎన్నికలలో చూపిద్దామన్నారు. వచ్చే ఎన్నికలలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 15 సీట్లు గెలిపిద్దామని చెప్పారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, ఏలూరు టిడిపి ఇంఛార్జి బడేటి రాధాకృష్ణ, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి దాసరి శ్యామచంద్ర శేషు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు కోళ్ళ నాగేశ్వరరావు, శీలం వెంకటేశ్వరరావు, టిడిపి జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, ఏలూరు జిల్లా తెలుగురైతు అధ్యక్షులు రెడ్డి చందు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, పోలవరం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు రొంగా సుహాసిని, టిడిపి సీనియర్ నాయకులు ఆరేపల్లి రామారావు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

**జోన్-4లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్ కు కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం జోన్ -4 కు సంబంధించి ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలలో జరిగింది. కనిగిరి మండలం గుడిపాడు నుంచి గిద్దలూరుకు బస్సు యాత్ర ప్రారంభమైంది. తాళ్లూరులో, బొమ్మిరెడ్డిపల్లిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పునుగోడు మీద ర్యాలీ నిర్వహించారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్థానిక నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. కనిగిరి నియోజకవర్గం చాకిరాల వద్ద టిడ్కో ఇళ్ళ వద్ద సెల్ఫీ దిగారు. అక్కడే ఉన్న టిటిడి కళ్యాణ మండపం శంకుస్థాపన వద్ద సెల్ఫీ కార్యక్రమం నిర్వహించి మీడియాతో మాట్లాడారు. వెలిగండ్ల మండల హుస్సేన్ పురం వద్ద నాయకులు ఘన స్వాగతం పలికారు. హుస్సేన్ పురం వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. వెలిగండ్ల వద్ద ఉన్న అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఇమ్మడి చెరువు, గుడిపాటి పల్లి, వేములపాడు మీదుగా చైతన్య యాత్ర జరిగింది. కంభం, చిన్న కంభం, కందులాపురం రోడ్ మీదుగా ఎల్ కోట కు వరకు బస్సు యాత్ర చేసి రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. డా.నూకసాని బాలాజీ, నరసింహా యాదవ్, గంగోడు నాగేశ్వరరా యాదవ్, దామచర్ల జనార్దన్ రావు, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

**జోన్-5లో..**

తెలుగుదేశం పార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం జోన్ -5 కు సంబంధించి హిందుపూరం పార్లమెంట్ పరిధిలోని కదిరి, పుట్టపర్తి నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. పివిఆర్ ఫంక్షన్ హాల్ నుంచి జీమాన్ సర్కిల్ వరకు పాదయాత్ర చేశారు. గోల్డ్ స్మిత్ కార్మికులతో నాయకులతో మాటమంతి కార్యక్రమం నిర్వహించారు. కదిరి నరసింహ స్వామి కోనేరు వద్ద సేల్ఫీ దిగారు. అభివృద్ధి చేస్తామని మాట ఇచ్చి మాట తప్పిన వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కదిరి గట్టు వద్ద పూర్తి కానీ టిడ్కో గృహాల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. కదిరిగట్టుతాండా.కే.ఎన్.తాండ, గొపేపల్లి, కొండేనాయునిపాలెం గ్రామాల ప్రజలతో మాటమంతి కార్యక్రమం నిర్వహించారు. బొగ్గులపల్లె గ్రామం, నల్లమడ మండలం, పుట్టపర్తి నియోజకవర్గం లోకి భవిష్యతుకి గ్యారెంటీ బస్సు యాత్ర ప్రవేశించింది. బొగ్గులపల్లే మెయిన్, సీసీ రోడ్ల వద్ద సెల్ఫీ దిగారు. వెంగల్లమ్మచెరువు, వీరదిన్నయ్యపల్లిలో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందికుంట వెంకటప్రసాద్, బి కే పార్థసారథి, కాల్వ శ్రీనివాసులు, పరిటాల సునీత, నిమ్మల క్రిష్టప్ప , జీటీ నాయుడు, ఆలం నరసానాయుడు, అంజినప్ప, శ్రీధర్ చౌదరి, కాటమయ్య, ఎన్‌టీ రామాంజినమ్మ, పర్వీన్ భాను, సంగా తేజశ్వని, ఉమా మహేశ్వర నాయుడు, బచ్చల పుల్లయ్య ఎస్. నరసింహులు, సవితమ్మ, నెట్టెం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

















చైతన్యరథం

# రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం

**- పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు జివి.ఆంజనేయులు -**





రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని తెలుగుదేశం పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షుడు జివి.ఆంజనేయులు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జివి.ఆంజనేయులు అధ్యక్షతన శనివారం టిడిపి ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నేత కన్నా లక్ష్మీ నారాయణ, మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్, నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు, మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జివి ఆంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం గ్రాఫ్ పడిపోయిందని, రోజు రోజుకి ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు అన్ని వ్యవస్థలను చంద్రబాబు అభివృద్ధి చేస్తే, నేడు దేశంలో ఏ రాష్ట్రానికి లేని విధంగా మన రాష్ట్ర ప్రతిష్టను వైసిపి ప్రభుత్వం దిగజార్చిందని, వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టించారన్నారు. రాష్ట్రం అప్పుల్లోకి వెళుతున్న ప్రతీసారి చంద్రబాబు మాత్రమే అప్పుల నుండి బయటపడేశారని. జగన్ ప్రభుత్వానికి దోపిడీ చేయటం తప్ప సంపదను సృష్టించడం తెలియదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యతుకు గ్యారంటీ మినీ మ్యానిఫెస్టో ద్వారా, టిడిపి అధికారం లోకి వస్తే ప్రతి కుటుంబానికి దాదాపు లక్ష 22 వేల రూపాయలు ఉపయోగం కలుగుతుందని, ఈ మ్యానిఫెస్టో కు ప్రజల్లో మంచి స్పందన వస్తుందన్నారు. భవిష్యత్‌కి భరోసా పేరుతో పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాలలో టీడీపీ బస్సు యాత్ర ఈ నెల 26 నుంచి 30 వరకు కొనసాగుతుందని, ఈ బస్సు యాత్రలో టీడీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు, టిడిపి నేతలు గొట్టిపాటి జనార్ధన్ బాబు, మన్నాన్ షరీఫ్, చల్లా సుబ్బారావు, పులిమి రామిరెడ్డి, బండారుపల్లి విస్వేస్వరరావు, శ్రీను, సుధీర్, మాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపింద్దాం

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ -**



రానున్న శాసనసభ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని శాసనమండలి సభ్యుడు, కుప్పం సమన్వయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల స్థాయి ఏరియా, క్లస్టర్, బూత్ కమిటీకన్వీనర్ల .పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఏర్పటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద విధానాల వల్ల ప్రజానీకం దిక్కుతోంచని స్థితికి చేరుకున్నారని, రోజురోజుకు వైసీపీ దోచుకోవడం దాచుకోవడం, అరాచకాలు తప్ప ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. పార్టీ శ్రేణులు అందరూ సమిష్టిగా కృషి చేసి వైసీపీ వైఫల్యాలను అరాచక పాలనను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి సమయార్థం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునుస్వామి, ఆనంద రెడ్డి, రాజుపేట నర్సింహులు, చిన్ని కృష్ణ, సీతాపతి, పత్రి నారాయణ, గంటలప్ప గౌడు, రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ఓ బూటకం



**విజయవాడ:** జగనన్న సురక్ష కార్యక్రమం ఒక బూటకమని, రాష్ట్రాన్ని సీఎం జగన్ రెడ్డి సర్వనాశనం చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు ఘాటుగా విమర్శించారు. శనివారం తెలుగుదేశం పశ్చిమ కార్యాలయం (బుద్ధ వెంకన్న కార్యాలయం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం గొప్ప బూటకం అని ఆయన విమర్శించారు. గడపగడపకు వైసీపీ ప్రభుత్వం కార్యక్రమం విఫలం కావడంతో ఈ నాటకానికి జగన్ తెర తీసారని విమర్శించారు. ఈ సురక్ష కార్యక్రమం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, మానభంగాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఏడుకొండలు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మరోసారి జగన్ మాయ మాటలు నమ్మి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తెలుగు మహిళ నాయకురాలు బూదాల నంద కుమారి మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని అన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి, రాష్ట్ర అభివృద్ధి జరగాలి

**- మాజీ ఎమ్మెల్యే బొల్లినేని -**



తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అప్పుడే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా వింజమూరులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం బలోపేతం అవుతుందని రానున్న ఎన్నికల్లో విజయ పతాకాన్ని ఎగురవేస్తుందని. అలాగే ఉదయగిరి నియోజకవర్గంలో 143 పంచాయతీలలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు తెలుగుదేశం నేతలు కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేస్తున్నా వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆదేవిధంగా నియోజకవర్గంలో వారానికి ఐదు రోజులు ఇక్కడే ఉండి ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ గ్రామ సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే తెలుగుదేశం జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు మన జిల్లాలో సుమారు పది రోజులుగా జరుపుతున్న పాదయాత్ర అపూర్వ స్వాగతాలతో బ్రహ్మరథం పడుతున్నారని ప్రజలలో తెలుగుదేశం పార్టీ పట్ల ఉన్న అభిమానానికి ఇదే నిదర్శనం అన్నారు త్వరలో వచ్చే నెల మొదటి వారంలో మన నియోజకవర్గానికి పాదయాత్ర రానున్నదని ఆ పాదయాత్ర విజయవంతం చేయడానికి తెలుగుదేశం ప్రతి కార్యకర్త నాయకులు ఎంతో ఉత్సాహాన్ని చూపుతున్నారన్నారు. 2024 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ఉవ్విళ్ళూరుతున్నారని ఆయన అన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

# లోకేష్‌ను విమర్శించే స్థాయి అనిల్‌కు లేదు

**బెట్టింగ్‌లకు పాల్పడే నువ్వా మా నాయకుడి గురించి మాట్లాడేది**

**నీ అవినీతిపై అధికారంలోకి వచ్చిన వెంటనే విచారణ చేపడతాం**

**వైసీపీ నాయకుడు అనిల్‌పై మండిపడ్డ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి**




ప్రజా సమస్యలు, నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి నిత్యం అధినేత జగన్ భజన చేసే బెట్టింగ్‌లకు పాల్పడే అనిల్‌కుమార్‌యాదవ్ నోరు అదుపులో పెట్టుకోకపోతే చూస్తూ ఊరుకునేది లేదని నెల్లూరు సిటీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోటంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న మా నాయకుడు లోకేష్ పై అవాకులు చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్నారు. లోకేష్ ను విమర్శించే స్థాయి అనిల్‌కి లేదన్నారు. నెల్లూరులో అనిల్ చేస్తున్న అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని. మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని అనిల్ మూడు వేల కోట్లు సంపాదించాడని మండిపడ్డారు. దోపిడీకి అనిల్ అంబాసిడర్ అని ఆయన బతుకు అందరికీ తెలుసున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇనాళ్ళు దోచుకున్న సొమ్ములో వాటాలు తేడాలు రావడంతోనే సొంత వారిపై అనిల్ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇనాళ్లు కలిసి దోపిడీకి పాల్పడిన రూపు కుమార్ యాదవ్, ముక్కాల ద్వారకానాథ్ ల అవినీతిని బయట పెడతానని బెదిరింపులకు పాల్పడుతున్న అనిల్... దమ్ముంటే వారి అవినీతిని బయటపెట్టాలన్నారు. టీడీపీ హయాంలో 90 శాతం పనులు పూర్తి చేసిన పనుల్ని కూడా పూర్తి చేయలేని అసమర్ధుడైన అనిల్ లోకేష్ పై ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో అనిల్ కు డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితులు లేవని. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అనిల్ అవినీతిపై విచారణ చేపడతామని కోటంరెడ్డి తెలిపారు.

## భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



టీడీపీ అధిష్టానం చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్ర బస్సుయాత్రలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం నియోజకవర్గంలోని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ బరోసా చైతన్య రథయాత్ర బస్సుయాత్రకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ పధకాల కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వ అన్యాయాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ చైతన్య రథయాత్రలో ఉత్తరాంధ్ర జోన్ 1 నియోజకవర్గాల టీడీపీ ఇంచార్జీలతో పాటు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు డా.కె.ఏ.నాయుడు, కూన రవి కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, పొట్నూరు వేంకట రత్నాజీ, కొత్తవలస మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, శృంగవరపుకోట మండలం టీడీపీ పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం చెందిన టీడీపీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ మేనిఫెస్టోతో వైసీపీ నేతలు అంతర్మథనంలో పడ్డారు



తొలిదశ టీడీపీ మేనిఫెస్టో ప్రకటించడంతో వైసీపీ నేతలు అంతర్మథనంలో పడ్డారు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ భవిష్యత్తు కు గ్యారెంటీ మ్యానిఫెస్టో ప్రచారంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 12వ వార్డు ఇంచార్జ్ శేఖర్ ఆధ్వర్యంలో వార్డులోని బాలాజీ కాంప్లెక్స్ బిలాల్ నగర్ నందు పర్యటించారు.




రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటిడిపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

## 20వ రోజు ఇంటింటికీ మీ చల్లా రామచంద్రారెడ్డి

**టీడీపీ మినీ మ్యానిఫెస్టోపై ప్రచారం**



టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మినీ మ్యానిఫెస్టోలోని పథకాలు ఖచ్చితంగా అమలు చేసి తీరతామని, టీడీపీతో భవిష్యత్తు గ్యారంటీ అని చల్లా రామచంద్రారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం పుంగనూరు నియోజకవర్గం రొంపిచర్ల మండలం మెటమల్లెల పంచాయితీ బలావాగిరెడ్డిగారి పల్లెలో ఇంటింటికి మీ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమం 20వ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫెస్టోలో అమలు చేసే ఆరు పథకాలతో రూపొందించిన కరప్రతాలను ఇంటింటికి పంపిణీ చేశారు. మహాశక్తి పథకం కింద 18సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు "ఆడబిడ్డ నిధి" కింద ఒక్కొక్కరికి 1500రూపాయలు, సంవత్సరానికి "దీపం పథకం" కింద 3గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. రూరల్ ప్రాంతాల్లోని మహిళలకు కోసం ఆర్ టీ సీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. "తల్లికి వందనం" పథకం ద్వారా ఏడాదికి 15000 రూపాయలు ఇస్తామన్నారు. 'యువగళం నిధి' పథకం ద్వారా 20 లక్షల ఉద్యోగాలతో పాటు నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి అందిస్తామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏటా రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. ఇంటింటికి స్వచ్ఛమైన తాగు నీటి కుళాయి కనెక్షన్, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం, పూర్ టు రిచ్ లో భాగంగా పేదల్ని సంపన్నులను చేసే పీ4 పథకాలను అమలు చేస్తామని రామచంద్రారెడ్డి తెలిపారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# మీ బిడ్డగా మీ ఇంటికి వచ్చా, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

- నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు -





నరసరావుపేట పట్టణంలోని స్థానిక 1వ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా మీ బిడ్డగా మీ ఇంటికి వచ్చా, ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి అంటూ మేనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేశారు. ప్రతి గడపలోను మహిళలు మంగళహారతులతో డాక్టర్ చదలవాడకు ఘన స్వాగతం పలికి పెద్ద కొడుకుల ఆదరించి ఆశీర్వదించారు. అభిమానుల జయుజయు ధ్వనులు పూల వర్షం నడుము చదలవాడ అరవింద బాబు ప్రచార యాత్ర విజయ యాత్రను తలపించింది.

ఈ సందర్భంగా చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.. చెత్త పనులతో, జే టాక్సుతో, గోపిరెడ్డి అవినీతి, అక్రమాలతో నరసరావుపేట అభివృద్ధికి మకిలి పడిరదని టీడీపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధితో కడిగిపారేస్తామని చదలవాడ అరవింద బాబు హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ను బలవంతపు సెలవులు పెట్టించి మున్సిపాలిటీ నిధులను గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి దోచుకొని నరసరావుపేట పట్టణాన్ని మురికి పేటగా మార్చేశారన్నారు. శ్రీనివాస్ రెడ్డి అవినీతికి హద్దు అదుపు లేకుండా పోయిందని పారిశుద్ధ్య కార్మికుల జీతాలను కూడా దోచుకొని పారిశుద్ధ కార్మికుల పొట్ట కొట్టారని చదలవాడ అరవింద బాబు ఆరోపించారు. నరసరావుపేటలో ప్రతి వార్డులోను డ్రైనేజీ, వర్షపు నీరు పొంగిపొర్లుతూ ఇళ్లలోకి చేరుతూ ప్రజలు డెంగు,మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతున్నారని అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి పాలనలో కరెంటు బిల్లు ఇంటి అద్దెతో పోటీపడుతూ పేద ప్రజల సంక్షేమ పథకాలను మింగి వేస్తుందని చదలవాడ ఎద్దేవ చేశారు.టీడీపీ అధికారంలోకి రాగానే మినీ మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలతో పాటు బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎటువంటి కోతలు లేకుండా సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని చదలవాడ అరవింద బాబు ప్రజలకు తెలిపారు. మీ బిడ్డగా మీ ఇంటికి వచ్చా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే పెద్దకొడుకుల ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**భవిష్యత్తు గ్యారెంటీ చైతన్యరథ బస్సు యాత్రలో పాల్గొన్న బత్యాల చంగల్ రాయుడు**

రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేత బత్యాల చంగల్ రాయుడు అన్నారు. మహానాడు వేదికగా టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించేలా నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించాలన్నారు. భవిష్యత్ గ్యారెంటీ చైతన్యరథ బస్సు యాత్ర శనివారం కనిగిరి నియోజకవర్గం నుండి గిద్దలూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కంభం, బెస్తవారి పేట, పెద్ద ఓబులపల్లి, ఎల్.పేట వరకు యాత్ర నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజి నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఈ చైతన్య రథయాత్రలో చంగల్ రాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎల్.కోటలో ఏర్పాటు చేసిన "రచ్చబండ"లో పాల్గొని



మహానాడు వేదికగా అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోనిలోని అంశాలపై చర్చించారు. అనంతరం ఎల్.కోటలో "పల్లెనిద్ర" చేశారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డోల బాల వీరాంజనేయస్వామి, తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, ఒంగోలు నియోజకవర్గం ఇన్‌చార్జ్ దామచర్ల జనార్ధన్, యర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# మహిళల పేరుతో గృహ పట్టాలు Vs గృహ నిర్మాణం పేరుతో మహిళల్ని అప్పులపాలు చేస్తున్న సర్కార్

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. నాలుగేళ్లలో నిర్మించింది 818 ఇళ్లు మాత్రమే | 1. ఐదేళ్లలో 12 లక్షలకు పైగా ఇళ్లు నిర్మించడమైనది |
| 2. సెంటు పట్టా - అదికూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టలు, స్మశానాల దగ్గర ఇచ్చారు. భూమి కొనుగోళ్లలో రూ.7 వేల కోట్ల కుంభకోణం చేశారు. | 2. ఒకటిన్నర సెంటు నుండి 2 సెంట్ల పట్టా మంజూరు. |
| 3. గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం 'సున్నా' | 3. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం రూ.1.50 లక్షలు |
| 4. సెంటు పట్టా పేరుతో 11,500 ఎకరాల అసైన్డ్ భూములు కబ్జా | 4. భూమి కొనుగోలు పథకం కింద 6వేల ఎకరాల పట్టా భూములు కొని పంపిణీ |
| 5. ఓటీఎస్ కింద రూ.10-30 వేల వరకు బలవంతపు వసూళ్లు | 5. బలవంతపు వసూళ్లు లేవు. |

# జగన్‌రెడ్డి పాలనలో సమస్యల వలయంలో అంగన్‌వాడిలు

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. ఆదాయ పరిమితి నిబంధనతో అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు కట్. ఇళ్ల పట్టాలు, నిర్మాణ రాయితీలకు మంగళం | 1. అంగన్వాడీ కార్యకర్తలకు ఆదాయ పరిమితి నిబంధనల నుంచి వెసులుబాటు |
| 2. సమస్యలపై ఆందోళన చేస్తున్న అంగన్వాడీలపై పోలీసులతో లాఠీచార్జ్ | 2. డిమాండ్లు సాధించుకున్న అంగన్వాడీలు |
| 3. రూ. 10,000 జీతం పెంపు పేరుతో మోసం. ఒక్క నెల జీతమూ పూర్తిగా ఇవ్వలేదు. కరోనా సమయంలో ప్రాణాలు కోల్పోయిన ఆశా వర్కర్ల కుటుంబాలకు అందని పరిహారం. | 3. ఆశా వర్కర్లకు రూ.3000 జీతం, మరో 3000 ప్రోత్సాహకాలు |

| క్ర.సం. | రంగం | జీవో నెం. | తేదీ | చంద్రబాబు హయాంలో 2019 | | | జగన్ హయాంలో | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | పాత జీతం | కొత్త జీతం | పెంపు మొత్తం | 2022లో | పెంపు |
| 1 | అంగన్వాడీ వర్కర్లు | G.O.Ms.8 G.O.Ms.18 | 06.02.2016 04.07.2018 | 4,200 | 10,500 | 6,300 | 11,500 | 1,000 |
| 2 | మినీ అంగన్వాడీ వర్కర్లు | | | 2,950 | 6000 | 3,050 | 7000 | 1,000 |
| 3 | అంగన్వాడీ హెల్పర్ | | | 2,950 | 6000 | 3,050 | 7000 | 1,000 |

# ఈబీసీ నేస్తం - ఇచ్చింది గోరంత, దోచింది కొండంత

1. ఈబీసీ నేస్తం కింద 6 అగ్ర కులాల మహిళల్లో ఒక్కొక్కరికి 2 విడతల్లో ఇచ్చింది కేవలం రూ.30 వేలు మాత్రమే.
2. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల పెంపు ద్వారా ఒక్కొక్క కుటుంబం నుండి 2 లక్షల 40 వేలు కొట్టేశారు. మద్యం ధరలు పెంచి ఒక్కో కుటుంబం నుంచి రూ.72 వేలు లాక్కొన్నారు.
3. ఒక్కో కుటుంబంపై తలసరి అప్పు రూ.2 లక్షలు పెంచారు.
4. నాలుగేళ్ల జగన్ పాలనలో ఒక్కో కుటుంబంపై రూ.7,86,413 భారం మోపి కేవలం రూ.30 వేలు ఈబీసీ నేస్తం ఇవ్వడం మహిళాద్రోహం కాదా? కంటికి తెలియకుండా కాటుక కొట్టేయడం కాదా?

# దిశ యాప్ - గన్ను కంటే ముందు జగన్ ఒట్టిదే Vs ఏపీలో మహిళలపై 25శాతం పెరిగిన నేరాలు

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. 2020లో మహిళలపై నేరాలు 14,603<br>20021లో మహిళలపై నేరాలు 17,336<br>మూడున్నరేళ్లలో మహిళలపై జరిగిన నేరాల సంఖ్య 52,503.<br>సీయం నివాస ప్రాంతంలో వరుస అత్యాచారాలు... డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు కేంద్రంగా తాడేపల్లి. ఇంటి సమీపంలో గ్యాంగ్ రేప్ జరిగి రెండేళ్లు దాటినా నేరస్తుదు వెంకటరెడ్డిని అరెస్టు చేయలేదు. | 1. పిడుగురాళ్లలో అత్యాచారం చేసి హత్య చేయగా.. చంద్రబాబు ప్రభుత్వం తక్షణ స్పందన, కఠిన గాలింపునకు భయపడి నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు - షీ టీమ్‌ల ఏర్పాటు. |
| 2. 25 శాతం పెరుగుదల | 2. నేరాలు అదుపులో ఉన్నాయి. |
| 3. మహిళలపై అత్యాచారాలు, హత్యలు, నేరాలు పెరుగుదలకు కారణాలు<br>1. రౌడీల ప్రభుత్వం 2.. మద్యం, గంజాయి, హెరాయిన్<br>3. వైకాపా నేతలకు కొందరు పోలీసుల లొంగుబాటు | 3. విజయవాడలో ఉమెన్ పార్లమెంట్ కాన్ఫరెన్స్ నిర్వహణ |
| 4. వైసీపీ మంత్రులు, శాసన సభ్యులే మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడ్డా, వారిపై చర్యలు లేవు. పైగా వారికి ప్రమోషన్లు ఇచ్చి మంత్రులను చేశారు. ఇది మహిళా వ్యతిరేక ప్రభుత్వం. | 4. మహిళా స్పెషల్ కోర్టుల ఏర్పాటు |
| 5. రాజధాని మహిళలపై నిరంతర దాడులు - నిందలు. | 5. రాజధాని మహిళలకు చీర, సారె ఇచ్చి గౌరవించాం. |

### గత ప్రభుత్వంపై వైసీపీ అబద్ధపు ప్రచారం

1. వనజాక్షి విషయంలో చింతమనేనిపై అబద్ధాలు లక్ష సార్లు చెప్పారు. జగన్‌రెడ్డి ఇంటి సమీపంలో గ్యాంగ్ రేప్ చేసిన వెంకటరెడ్డిని ఇంతవరకు అరెస్టు చేయలేదు.
2. కాల్‌మనీ సెక్స్ రాకెట్ లో దుష్ప్రచారం. ప్రధాన నిందితుడు బుద్దా నాగేశ్వరరావును వైసీపీలో చేర్చుకున్నారు

చైతన్యరథం

# ద్వారంపూడి భారీ భూ దోపిడి

- దొంగ డాక్యుమెంట్లతో టీడీఆర్ బాండ్ల మంజూరులో కోట్లాది రూపాయలు స్వాహా
- ప్రభుత్వ భూమిపై 129 కోట్లు కాజేసిన ఎమ్మెల్యే ద్వారంపూడి



కాకినాడ నగరంలో మున్సిపల్ కార్పొరేషనుకు చెందిన ప్రభుత్వ భూమిపై టిడిఆర్ బాండ్ల మంజూరి చేయించి, 129 కోట్ల భారీ భూ దోపిడీకి కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్పడ్డాడని కాకినాడ నగర టిడిపి నాయకులు ఆరోపించారు. సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ భూ కుంభకోణంపై తెలుగుదేశం పూర్తి ఆధారాలతో బయటపెట్టామని కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేసి భూ కుంభకోణానికి సహాయ సహకారాలు అందించిన మాజీ మేయర్ సుంకర శివప్రసన్న మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు)పై అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా టిడిపి కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు మాట్లాడుతూ.. కాకినాడ నగర పరిధిలోని సురేష్ నగర్ పార్కుకు చెందిన ప్రభుత్వ భూమిపై దొంగ డాక్యుమెంట్ సృష్టించి వాటిపై టిడిఆర్ బాండ్ల రూపంలో 129 కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి దోచుకున్నారన్నారు. పూర్తి ఆధారాలతో 129 కోట్ల భూ కుంభకోణం బయటపడడంతో వాటిని కప్పు పుచ్చుకునే దోరణిలో మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న అవగాహన లేని విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ద్వారంపూడి చేస్తున్న అవినీతి అక్రమాలకు మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. సుమారు 6 ఎకరాలలో సురేష్ నగర్ మున్సిపల్ పార్క్ సముదాయంలో వివిధ దశలలో గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి జరగగా నేడు ఆ ప్రభుత్వ భూమిపై ఎమ్మెల్యే ద్వారంపూడి 129 కోట్లు కాజేసారని పేర్కొన్నారు. కార్పొరేషనుకు చెందిన పార్కు స్థలంలో నేడు వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గత దశాబ్దాలుగా రాని వ్యక్తులు తమ స్థలమని కోర్టుని ఆశ్రయించగా కోర్టులో కేసు పెండింగ్లో ఉండగా ఆగమేగాలపై కౌన్సిల్లో టిడిఆర్ బాండ్లు మంజూరు చేసి 129 కోట్లు వైసిపి నాయకులు దోచేశారని ఎమ్మెల్యే ద్వారంపూడికి పెయిడ్ ఆర్టిస్టా వ్యవహిరిస్తున్న సుంకర శివ ప్రసన్న నేడు టీడీపీ నాయకులపై అవగాహన లేని అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేట్ ఒమ్మి బాలాజీ, పలివెల రవి, నాయకుడు తుమ్మల రమేష్, తెలుగు మహిళలు చిక్కాల సత్యవతి, మీసాల సునీత మాట్లాడుతూ ఏరు దాటాక తెప్ప తగలేసే చందాన సుంకర శివ ప్రసన్న వ్యవహరిస్తున్నారని, అవినీతి అక్రమాలతో కాకినాడ నగరాన్ని దోచుకుంటున్న ఎమ్మెల్యే ద్వారంపూడికి భజన చేయడం అవమానకరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గదుల సాయిబాబా, బంగారు సత్యనారాయణ, కొల్లు కుమారి, రిక్కా లక్ష్మి, కొపనాతి నాగ కుమారి, పిర్ల లక్ష్మి ప్రసన్న అంబటి చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

- నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం

అకాల వర్షాలు, తుఫాన్లు కారణంగా రబీ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని రామచంద్రాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు సంబంధించి రైస్ మిల్లులు వద్ద అక్రమంగా రైతుల నుండి వసూలు చేసిన డబ్బు తిరిగి రైతులకు ప్రభుత్వం చెల్లించాలన్నారు. పంట నష్టపోయిన రైతుల నుండి దరఖాస్తులు ద్వారా వివరాలు తీసుకుని జిల్లా కలెక్టర్‌కి అందజేయడం జరుగుతుందని అన్నారు.. ఈ ప్రభుత్వాన్ని పరిహారం అందించాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో వచ్చే తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు ఆ నష్టాన్ని రైతులకు అందిస్తామని రామచంద్రపురం నియోజవర్గ పార్టీ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరణ కార్యక్రమం



శనివారం కె.గంగవరం మండలం అముజూరు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మరివాడ చిన్నికృష్ణ, నాయకులు మేడిశెట్టి రవికుమార్, బోలుసు శివప్రసాద్, వెంటూరి వీరరాఘవులు చౌదరి, సలాది రమేష్, వాసంశెట్టి కృష్ణ, వాసంశెట్టి శ్రీను,బోలుసు నాగేంద్ర, నామని సత్యనారాయణమూర్తి,యనములు గోపాలకృష్ణ, నాతి రామకృష్ణ, పెంకే నాగేశ్వరరావు, పెంకే నాగేంద్ర,నూని శ్రీనివాస్, కొండపల్లి శ్రీనివాస్, అంబటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ఓ బూటకం

- తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఏడుకొండలు విమర్శ



జగనన్న సురక్ష కార్యక్రమం ఒక బూటకమని, రాష్ట్రాన్ని సీఎం జగన్ సర్వనాశనం చేస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు ఘాటుగా విమర్శించారు. శనివారం తెలుగుదేశం పశ్చిమ కార్యాలయం (బుద్ధ వెంకన్న కార్యాలయం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడపగడపకు వైసిపి ప్రభుత్వం కార్యక్రమం విఫలం కావడంతో ఈ నాటకానికి జగన్ తెర తీసారని విమర్శించారు. ఈ సురక్ష కార్యక్రమం వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు . రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, మానభంగాలు, అరాచకాలు పెరిగిపోయాయని ఏడుకొండలు ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజానీకం అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మరోసారి జగన్ మాయ మాటలు నమ్మి మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తెలుగు మహిళ నాయకురాలు బూదాల నంద కుమారి మాట్లాడుతూ జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని అన్నారు.

## అసాంఘిక కార్యక్రమాల అడ్డాగా మారిన గుంటూరు

### నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్

లాటరీ, జూదం, అసాంఘిక కార్యక్రమాలకు గుంటూరు నగరం అడ్డాగా మారిందని, ఇటువంటి అసాంఘిక చర్యల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వెంటనే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం గుంటూరు ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఈనెల 16వ తేదీన నారాకోడూరు చెక్‌పోస్ట్ వద్ద డ్యూటీలో ఉన్న ఏఎమ్ సీ ఉద్యోగి షేక్ హుస్సేన్ బాషు మృతిపై



అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు. అక్రమంగా ధాన్యం లోడుతో వెళ్తున్న లారీని షేక్ హుస్సేన్ భాషు అడ్డుకోవాలనే ప్రయత్నంలో భాగంగా అతని బైక్ ని రోడ్డుపై అడ్డుగా నిలిపితే ధాన్యం లోడుతో ఉన్న లారీ భాషున ఢీకొట్టింది. దీంతో భాషు అక్కడికక్కడే మృతి చెందాడు. అక్రమ రవాణాకు ఉపయోగించిన సదరు లారీ వైసీపీకి చెందిన వ్యక్తిది కావడంతోనే సాక్ష్యాల్ని తొక్కిపెట్టి హత్యను ప్రమాధంగా చిత్రికరించే ప్రయత్నం చేస్తున్నారని నసీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గుంటూరు నగరంలో పలు బార్‌షాప్, వైన్స్‌ల వద్ద మందుబాబుల ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని. దీంతో చుట్టుపక్కల మహిళలు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని నసీర్ ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. నగరంలో సింగిల్ నంబర్ల లాటరీ జూదం విచ్చలవిడిగా కొనసాగుతోందన్నారు. లాటరీ జూదం వంటి వాటిపై ప్రత్యేక చర్యలు చెప్పాలని నసీర్ కోరారు.

చైతన్యరథం

# మైనారిటీలకు అండగా నిలిచిన పార్టీ టీడీపీ

- జూలై 3వ తేదిన జరిగే మైనారిటీ సదస్సు విజయవంతం చేయాలి
- సైకో పాలన పోవాలంటే మైనారిటీలు ఏకతాటిపైకి రావాలి
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు




మైనారిటీ సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తే... వైసీపీ ప్రభుత్వం మైనారిటీలకు ధోఖా ఇచ్చిందని, నాలుగేళ్ల వైసీపీ పాలనలో మైనారిటీలను అన్నివిధాలుగా అణిచివేతకు గురిచేయడమే కాకుండా వారి ఆస్తులను దోచుకున్నారని మాజీమంత్రి కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సయ్యద్ ఖాజా అధ్యక్షతన నిర్వహించిన మైనారిటీ సమావేశంలో రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, మాజీ మండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్‌తో కలసి మైనారిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... కృష్ణాజిల్లా మైనారిటీ సదస్సు మచిలీపట్నంలో జులై మూడో తారీఖున నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి పెద్ద ఎత్తున జిల్లాలోని మైనారిటీ సోదరులు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని రవీంద్ర పిలుపునిచ్చారు. వైసీపీ నాయకుల ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుందని, నంద్యాలలో వైసీపీ ప్రభుత్వ రాక్షసత్వాన్ని భరించలేక అబ్దుల్ సలాం కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. నంద్యాల ఘటనపై ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు. నాడు - నేడు మైనారిటీలకు అండగా నిలిచింది ఒక్క టీడీపీ మాత్రమేనన్నారు. టీడీపీ హయాంలో అమలు చేసిన మైనారిటీ సంక్షేమ అభివృద్ధి పథకాలు అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రద్దు చేసి ముస్లింలను దగా చేసిందన్నారు. టీడీపీ హయాంలో శాంతిభద్రతలు కాపాడి మైనారిటీలకు రక్షణగా నిలవడం జరిగిందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం... అడుగడుగునా ధోఖా ఇస్తూ రాక్షస పాలన సాగిస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మైనారిటీలంతా ఏకతాటిపైకి వచ్చి వైసీపీని తరిమికొట్టాలని కోరారు.

**మైనారిటీ సదస్సును విజయవంతం చేయండి : మాజీ శాసనమండలి చైర్మన్ ఎమ్.ఏ షరీఫ్**

గత నాలుగు సంవత్సరాలుగా మైనారిటీలు పడుతున్న ఇబ్బందులు సమస్యలపై జూలై 3వ తేదిన మచిలీపట్నంలోని నిర్వహించే సదస్సుకు వేలాదిగా తరలివచ్చి మైనారిటీ సదస్సును విజయవంతం చేయాలని మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎమ్.ఏ షరీఫ్ పిలుపునిచ్చారు. సమావేశంలో మైనార్టీలకు అవగాహన కల్పించి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొని భవిష్యత్తులో మైనార్టీలకు అండగా ఉండే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా మైనార్టీలను సన్నద్ధం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం సబ్సిడీతో 45 లక్షల మంది మైనారిటీలకు 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కార్పొరేషన్ ద్వారా అందించడం జరిగిందన్నారు. మైనారిటీ విద్యార్థుల కోసం 11 వందల మైనారిటీ టీచర్ల ఉద్యోగాలు కల్పించడంతో పాటు... పేద ముస్లిం విద్యార్థులు విదేశాలలో విద్యను అభ్యసించేందుకు 10 లక్షల ఆర్థిక సహాయం చేశారని అన్నారు. మైనారిటీ యువతుల వివాహానికి దుల్హన్ పథకం ద్వారా 50 వేల ఆర్థిక సహాయం అందించడం, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 షాదీ ఖానాలు నిర్మించడం జరిగిందన్నారు. రంజాన్ తోఫా, వేలాది మంది నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి, ఉద్యోగ కల్పన చేపట్టామన్నారు. ఇవే కాక మసీద్‌ల నిర్మాణం, ఉర్దూ అకాడమీ నిర్మాణం, ఉర్దూ భాష ప్రోత్సాహం , వోక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొచ్చిన పార్టీ టీడీపీ అని షరీఫ్ గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో మైనారిటీలు టీడీపీకి అండగా నిలిచి అరాచక పాలకు చరమగీతం పాడాలన్నారు.

**మైనారిటీలంతా ఏకతాటి పైకి రావాలి : రాష్ట మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్**

గత నాలుగు సంవత్సరాలుగా మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు, మనకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని తెచ్చుకునేందుకు రాష్ట్రంలోని మైనారిటీలంతా ఏకతాటిపైకి రావాలని ముస్తాక్ అహ్మద్ పిలుపు నిచ్చారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి మైనారిటీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. వందలాది మంది మైనారిటీలపై భౌతిక దాడులకు పాల్పడుతూ... వందలాది మంది ఆస్తులు అన్యాక్రాంతం చేశారని మండిపడ్డారు. మరోసారి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మైనారిటీల మనుగడకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. మైనారిటీ వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు పోరాటం చేయాలని, జులై 3వ తేదిన మచిలీ పట్నంలో నిర్వహించే మైనారిటీ సదస్సు విజయవంతం చేయాలని ముస్తాక్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, అజీమ్, ఫయుం, మీర్జా అబ్బాస్, ఎమ్.డీ రెహమద్ అలీ, బాజాని, ఆరిఫ్, సలీం మరియు పార్లమెంట్ మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రారెడ్డి మాటలను ఖండించిన పర్వీన్ తాజ్

కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యాలను రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఎం పర్వీన్ తాజ్ తీవ్రంగా ఖండించారు.

రామచంద్రారెడ్డి, చంద్రబాబునాయుడుని వెన్నుపోటు దారుడు అనే ముందు వాళ్ల జగన్ మోసపురెడ్డి అని, గొడ్డలి పోటు గురించి, తండ్రి హత్య గురించి, పక్కరాష్ట్రం సిబిఐ కోర్టులో పోరాడుతున్న చెల్లెలు, పక్కరాష్ట్రానికి పారిపోయిన తల్లి, చెల్లి తమ్ముడిని కాపాడేందుకు డిల్లీకి తిరుగుతున్న తుగ్లక్ రెడ్డి నాయకత్వంలో వున్న మంత్రి అని మేం కూడా అనగలమన్నారు. కుప్పం నియోజక వర్గంలో చంద్రబాబు ఏమూలకు వెళ్ళినా చేసిన అభివృద్ధి కనపడు తుందని, మెడికల్ కాలేజీ, ద్రావిడ కళాశాల ఏర్పాటు అందుకు కారణమన్నారు. నియోజకవర్గంలోని రైతులు పక్క రాష్ట్రాలకు వలసలు పోకుండా



చంద్రబాబు తీసుకుని వచ్చిన ఇశ్రాయి ల్ వ్యవసాయం ద్వారా నియోజకవర్గంలోని రైతులు పండించిన కూరగాయలు, చుట్టుపక్కల 100 కిలోమీటర్ల దూరంలోని బెంగుళూరు నగరానికి, అటు తమిళనాడుకు సరఫరా చేస్తున్నారని అది మా నాయకుడు విజనరీ అని, అది మా నాయకుడు చేసిన అభివృద్ధికి నిదర్శనమన్నారు. చంద్రబాబునాయుడు గతంలో 90 శాతం పూర్తి చేసిన హంద్రీనీవా పనులను మిగిలి ఉన్న పది శాతం పనిని ఈ నాలుగు సంవత్సరాల కాలంలో చేయలేని మీరా చంద్రబాబు నాయుడుని విమర్శించేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టిడ్కో గృహాలను వెంటనే పేదలకు అప్పగించాలి

- మాజీ ఎమ్మెల్యే వర్మ డిమాండ్



టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు తక్షణమే అప్పగించాలని తెలుగుదేశంపార్టీ మాజీ ఎమ్మెల్యే వర్మ డిమాండ్ చేశారు. పిఠాపురంలో వారం రోజులు పాటు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో భాగంగా 3వ రోజు నాయకులకు మాజీ ఎమ్మెల్యే వర్మ సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా వర్మ మాట్లాడుతూ.. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు చేపట్టిన భూసేకరణలో భారీ కుంభకోణం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలను తక్షణమే లబ్దిదారులకు అప్పగించాలని, ఇళ్ళ స్థలాలు కేటాయించిన వారికి ఆయా స్థలాల్లో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం దీక్షలో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు. పేదల పట్ల కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదని, రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి ఖచ్చితంగా రావాల్సిన అవసరం ఉందన్నారు. మూడో రోజు దీక్షలో కూర్చున్న వారిలో టీడీపీ నాయకులు పెదిరెడ్ల నంది, నల్లా గోవిందు, మోర్త చిన్న పండు, యాళ గణేష్, కాకి అబ్బులు, బొబ్బిలి సుబ్రహమణ్యం, మురాలశెట్టి శ్రీనువాస్, మరియు తదితరులు ఉన్నారు.

చైతన్యరథం

# వైసీపీ అరాచకాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- 2024 లో ఎన్నికలే లక్ష్యంగా టీడీపీ గెలుపు కోసం కృషి చేయాలి
- టీడీపీ సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పిలుపు

గడిచిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో అవినీతి అరాచక అసమర్థపాలనను సాగిస్తున్న వైసిపి దౌర్జన్యాలపై సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 ఎన్నికలే లక్ష్యంగా టిడిపి గెలుపు కోసం సోషల్ మీడియా ప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి పట్టణంలోని బోస్ నగర్‌లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో ఎవరికి రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి నేతల దౌర్జన్యాలు, భూకబ్జాలు, అరాచకాలు పెరిగి పోయాయన్నారు. ఎక్కడ చూసినా ఇసుక మాఫియా, మట్టి మాఫియా, డ్రగ్స్ మాఫియా, వైన్ మాఫియాగా రాష్ట్రం అవతరించిందన్నారు. రాయచోటి నియోజకవర్గ విషయానికి వస్తే ఎక్కడే కానీ అభివృద్ధి జరిగినా దాఖలాలు లేవన్నారు. 2019 డిసెంబర్లో రాయచోటి పట్టణంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని ఈ ప్రభుత్వం గొప్పగా చెప్పారని ఇప్పటివరకు మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ ఊసే లేదన్నారు. ఊరు బయట ఎక్కడో అరకొరగా అండర్ డ్రైనేజీ వేస్తున్నారా తప్ప రాయచోటి పట్టణంలో అన్న లేక ఎక్కడ చూసినా డ్రైనేజీలు అన్ని చెత్తాచెదరంతో నిండిపోయి మురికి నీరంతా రోడ్లపై ప్రవహిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెలిగల్లు ప్రాజెక్టు నిండా నీళ్లు ఉన్నప్పటికీ కాలువలకు నీళ్లు విడుదల చేయకపోవడంతో ఆయకట్టుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.ప్రాజెక్టులో ఉన్న నీరు ఉన్న కాలువలకు రాకపోవడం అప్పట్లో కాలువలు పనులు చేసిన కాంట్రాక్టర్లు, ప్రస్తుత ఎంపీ మిథున్ రెడ్డి పుణ్యమా అని కాలువలు తెగిపోయి పనులు నాసిరకంగా చేపట్టడంతో కాలువలు తెగిపోయి ఆయకట్టు భూములకు సాగునీరు అందని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. వెలిగల్లు నీళ్లు కాలువలు వదలాలని పత్రిక ప్రకటనలు ఇవ్వడంతో పాటు పాదయాత్రలు కూడా చేయడం జరిగిందని, అయినా ఈ ప్రభుత్వము వైపు నుండి ఎటువంటి స్పందన లేదన్నారు. కాలువలు మరమ్మత్తుల కోసం ఈ ప్రభుత్వం నిధులు విడుదల చేసి వైసిపి నాయకులు పనులు చేసుకునేందుకు అవకాశం కల్పించిందే తప్ప దానివల్ల రైతులకు ఒరిగింది శూన్యం అన్నారు. వైసీపీ నేతలకు ఎక్కడ ప్రజలకు మేలు చేయాలని ఆలోచన లేదని, వారు అక్రమ మార్గాల ద్వారా సంపాదించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాయచోటి నియోజకవర్గంలో వైసిపి నేతల భూకబ్జాలు, దౌర్జన్యాలు ఎక్కువ అయిపోయాయన్నారు. 2019 నుండి నేటి వరకు రాయచోటిలో అండర్ డ్రైనేజీ పనులు పూర్తి కాలేదంటే వైసీపీ నేతల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చునన్నారు.అభివృద్ధి చేయకపోగా ఏటీఎం లో డబ్బులు డ్రా చేసిన విధంగా డబ్బులు డ్రా చేసుకొని తింటున్నారే తప్ప అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు.






ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక రూ.1500 లు ఉండేదని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రూ.4000 పైగానే ధర పలుకుతోందని దీంతో సామాన్యులు ఇల్లు కట్టుకునే పరిస్థితులు కూడా నేడు లేవన్నారు.ఈ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పారు.వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగిస్తున్న అరాచక పాలన గురించి సోషల్ మీడియా ప్రతినిధులు ఎప్పటి కప్పుడు సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి 2024 ఎన్నికలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష ,తెలుగు యువత అధ్యక్షులు చిన్నావుల వెంకట్రామిరెడ్డి,రామ్ భూపాల్ రెడ్డి,ఐటీడీపీ నాగేంద్ర,కొవ్వూరు దివ్య కుమార్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మల్లు నరసారెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు కాలాడి ప్రభాకర్ రెడ్డి,మద్దిరేవుల రమేష్ రెడ్డి,టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వెంకట శివారెడ్డి,రాయచోటి మండల టిడిపి అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి,పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా,రాజంపేట పార్లమెంట్ టిడిపి కార్యదర్శి గుర్రం సుబ్బయ్య నాయుడు, క్లస్టర్ ఇంచార్జిలు సత్యారెడ్డి,మాధవరం రమణారెడ్డి, చిట్లూరు గౌడ్,మాజీ సర్పంచ్ లు బసయ్య, జిలానిభాష,టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కూనాసి సుబ్బరాజు యాదవ్,మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటనారాయణరెడ్డి,పాత రాయచోటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి ట్రస్ట్ నిధుల లెక్క తేల్చమంటే నోరెందుకు మెదపడం లేదు

- టికెట్లు కొనుగోలు చేసిన భక్తుల వివరాలు ఎందుకు బహిర్గతం చేయడం లేదు
- శ్వేతపత్రంలో అన్నీ అవాస్తవాలే అన్న దూండీ రాకేష్

తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్ట్ చట్టవిరుద్ధమని టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షుడు డూండి రాకేష్ అన్నారు. శ్రీవారి దర్శనానికి ఇప్పటికే వివిధ రకాల టికెట్లు అందుబాటులో ఉండగా.. శ్రీవాణి ట్రస్ట్ పేరుతో దర్శనానికి రూ.10వేలతో ప్రత్యేకంగా టికెట్ పెట్టి వచ్చిన కోట్లాది రూపాయల నిధులను దుర్వినియోగం చేశారని శనివారం ఒక ప్రకటనలో రాకేష్ ఆరోపించారు. శ్రీవాణి ట్రస్ట్‌పై టీటీడీ విడుదల చేసిన శ్వేతపత్రంలో అన్నీ అవాస్తవాలు చెప్పారు. నాలుగేళ్లలో శ్రీవాణి ట్రస్ట్ కు రూ.1500 కోట్ల నగదు వస్తే.. రూ.861 కోట్లే ఉన్నాయని శ్వేతపత్రంలో వెల్లడించారు. మిగిలిన



సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సమాధానం చెప్పాలి. శ్రీవాణి ట్రస్ట్ నిధుల దుర్వినియోగం విషయంలో గుమ్మడికాయ దొంగంటే భుజాలు తడుముకున్నట్లుగా మాజీ మంత్రి వెల్లంపల్లి తీరు ఉంది. శ్రీవారి దర్శనం కోసం శ్రీవాణి ట్రస్ట్‌కు నగదు చెల్లించడం విడ్డూరంగా ఉంది. నాలుగేళ్లుగా రశీదులు కూడా ఇవ్వలేదు. దేవుడి దర్శనానికి ఇచ్చే నగదు ట్రస్ట్‌కు వెళ్లడంలోనే మతలబు దాగి ఉందని రాకేష్ అన్నారు. రూ.10వేల రూపాయల టికెట్లను అంగడి సరుకుగా మార్చారు. భక్తుల నుంచి కేవలం నగదు రూపంలోనే స్వీకరించడం వెనుక ఆంతర్యం ఏమిటని రాకేష్ ప్రశ్నించారు. ఇప్పటివరకు ఆడిట్ ఎందుకు జరగలేదో సమాధానం లేదన్నారు. ఆలయాలను పునరుద్ధరిస్తామంటూ నిధులను పక్కదారి పట్టిస్తున్నారు. ప్రశ్నించిన వారిపై కేసులు పెడతామని బెదిరించడం దుర్మార్గం. సరైన లెక్కలు చెప్పకుండా తప్పించుకుంటున్నారు. తిరుమల కొండకు వచ్చే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దుర్లభం చేస్తున్నారు. టీటీడీని వ్యాపార సంస్థగా మార్చి సామాన్య భక్తుల జేబులు గుల్లచేస్తున్నారు. కొండపై గదుల అద్దెలు 11 వందల శాతం పెంచారు. లడ్డూల ధరలు పెంచారు. ఇప్పటికైనా టీటీడీని వ్యాపార సంస్థగా మార్చడాన్ని మానుకోవాలి. శ్రీవాణి ట్రస్ట్ పై ప్రజలను అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉందని గుర్తించాలని రాకేష్ పేర్కొన్నారు.

చైతన్యరథం

# సమస్య మీది - స్పందన మాది

- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గుంటూరు తెలుగు యువత
- అధికార యంత్రాంగానికి - ప్రజానీకానికి మధ్య వారధిలా సేవలందించేందుకు కృషి
- సమస్య తీవ్రతను బట్టి ప్రత్యక్ష పోరాటం చేస్తాం
- వెల్లడించిన జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ



"సమస్య మీది - స్పందన మాది" కార్యక్రమం ద్వారా అధికార యంత్రాంగానికి ప్రజానికానికి మధ్య సమస్యల పరిస్కారానికై గుంటూరు జిల్లాలో తెలుగుయువత వారధిగా పనిచేయబోతుందని జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ స్పష్టం చేశారు. ప్రజాసమస్యల పరిస్కారానికై టీడీపీ తరుపున ప్రజలు ఎదురుకుంటున్న సమస్యల పరిష్కార మార్గాలు అన్వేషణకై వ్యవస్థలకు అధికార యాంత్రాంగానికి గుంటూరు జిల్లా ప్రజానీకానికి వారధిలా పనిచేయుటకు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పరిధిలో తెలుగుయువత చేపడుతున్న "సమస్యమిది - స్పందన మాది" పేరుతో ప్రారంభించిన కార్యక్రమానికి పంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ... అధికారంలో ఉంటె అభివృద్ధి . ప్రజాసంక్షేమం కోసం ప్రతిపక్షంలో ఉంటె ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలపైన ప్రజాసమస్యలపైన తెలుగుదేశం పాటుపడుతుందని అందులోభాగంగా తెలుగుదేశంపార్టీని మరింత దగ్గర చెయ్యటానికే "సమస్య మీది - స్పందన మాది" కార్యక్రమం ప్రారంభిస్తున్నామ న్నారు. ప్రజలు ఎదుర్కునే సమస్యల్లో టీడీపీ తరుపున తెలుగు యువత ప్రత్యక్షంగా భాగస్వామ్యం అయ్యి జిల్లా వ్యాప్తంగా తెలుగుయువతకు సంబం ధించిన కమిటీ సభ్యుడిని పంపి పంబం ధిత అధికారికి లేదా శాఖకు తెలియచే యటం... స్పందన లేని పక్షంలో రాష్ట్ర మరి యు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయక త్వం, ఇన్‌చార్జ్‌ల దృష్టికి తీసుకెళ్లి స్వయంగా ప్రత్యక్ష పోరాటం ద్వారా న్యాయం జరిగేలా కృషి చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. వివిధ రూపాల్లో సమస్యలు ఎదుర్కొంటు వారు తెలుగుయువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 998 9999 889 హెల్ప్ లైన్ నంబరుకు వాట్సాప్ ద్వారా సమాచారం ఇస్తే తెలుగుయువత సభ్యులు చేరుకుని సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవే మార్గంగా తెలుగుయువత చేసే ఈ ప్రయత్నంలో యువత విద్యార్థులు స్వచ్ఛం దంగా పాల్గొనవచ్చని వాట్సాప్ నంబరుకు వచ్చిన సమస్యను రెజిస్టర్లో పొందుపరిచి తీవ్రతను బట్టి సంబంధిత నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులకు తెలియజేస్తామని తెలిపారు.

అనంతరం సాయికృష్ణ జన్మదినాన్ని పురస్కరించకుని తెలుగుయువత, కార్మిక మరియు ఎస్సి సెల్ మరియు ఇతర అనుబంధ సంఘాల నాయకులు, ఆటో యూనియన్ కార్యవర్గాల సభ్యులు ఏర్పాటు చేసిన కేక్ లను సాయికృష్ణ కట్ చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారికి సాయికృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివారంలో ముగియనున్న 'మంగళగిరి వాలీ బాల్ లీగ్ -2' పోటీలు

- గెలుపొందిన విజేతలకు రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు బహుమతులు ప్రధానం
- ముఖ్య అతిథులుగా పాల్గొని బహుమతులను అందించనున్న కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి



తాడేపల్లి బైపాస్ రోడ్డు వెంబడి నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో లోకేష్ సహకారంతో జరుగుతున్న "మంగళగిరి వాలీబాల్ లీగ్-2" పోటీలు ఆదివారంతో ముగియనున్నాయి. వాలీబాల్ లీగ్-2 పోటీలలో గెలుపొందిన విజేతలకు మాజీ మంత్రి కన్నా లక్ష్మినారాయణ, మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ జూలకంటి బ్రహ్మనందరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆదివారం సాయంత్రం 6 గంటలకు బహుమతులు అందజేస్తారని నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ 50 వేలు, ద్వితీయ బహుమతి కింద రూ 30 వేలు, తృతీయ బహుమతి కింద రూ 20 వేల నగదును కన్నా లక్ష్మినారాయణ, జూలకంటి బ్రహ్మనందరెడ్డి చేతుల మీదుగా అందించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు క్రీడాభిమానులు "మంగళగిరి వాలీబాల్ లీగ్-2" ముగింపు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరవ్వాలని నందం అబద్దయ్య పిలుపునిచ్చారు.

**ఉత్సాహంగా సాగుతున్న మంగళగిరి వాలీబాల్ లీగ్ 2 మ్యాచ్‌లు**

మంగళగిరిలో వాలీబాల్ లీగ్ 2 మ్యాచ్ లలో మూడో రోజు స్టేజ్ 3లో ఎనిమిది టీమ్‌ల మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగాయి. బాబు జగజ్జీవనరావ్ టీమ్ వీఎస్ కేపీఎల్ వారియర్స్ టీమ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో బాబు జగజ్జీవనరావ్ టీమ్ విజయం సాధించింది. దినకాకాని బాయ్స్ టీమ్ వీఎస్ డీఎమ్ యూత్ టీమ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో డీఎమ్ యూత్ టీమ్ విజయం సాధించింది. మన్నం అశోక్ ఈమని టీమ్ వీఎస్ జీఎమ్‌సీ యూత్ టీమ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో మన్నం అశోక్ ఈమని టీమ్ విజయం సాధించింది. రేవేంద్రపాడు టీమ్ వీఎస్ 6వ బెటాలియన్ ఎపీఎస్‌పీ లయన్స్ టీమ్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌లో రేవేంద్రపాడు టీమ్ విజయం సాధించింది. కాగా స్టేజ్ 4 (సెమీస్)లో ప్రవేశించిన జట్ల మధ్య మ్యాచ్‌లు కొనసాగుతున్నాయి.

## కలిసికట్టుగా పనిచేద్దాం.. పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

- సత్తెనపల్లి బీసీ నేతలతో ఇన్‌చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమావేశం



వైసీపీ ప్రభుత్వ విధానాలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిత్యావసరాల ధరలు, విద్యుత్ చార్జీలను ఇష్టారాజ్యంగా పెంచేస్తుండడంతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. శనివారం పట్టణంలోని పీవీఎస్ కళ్యాణ మండపంలో నియోజకవర్గానికి చెందిన పలు మండలాల బీసీ నాయకులతో కన్నా సమావేశమైయ్యారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం తామంతా మీ వెంట నడుస్తామని పలువురు నేతలు కన్నా లక్ష్మీనారాయణకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి సత్తెనపల్లిలో టీడీపీ జెండా ఎగరవేయాలన్నారు. నేతల మధ్య ఏవైనా మనస్పర్థలున్నా వాటిని పక్కన పెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. మహానాడు వేదికగా పార్టీ అధినేత ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టాలన్నారు. 2024లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు కన్నా సూచించారు.

చైతన్యరథం

# జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందులు

▲ పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు

జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బొరగం ఆధ్వర్యంలో ఇటీవల తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర., బైక్ ర్యాలీ భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలతో కొయ్యలగూడెం నుండి దండమూడి రామలక్ష్మి కళ్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం బహిరంగసభ నిర్వహించటం జరిగింది. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారిని ఆదుకుని ఆర్థికంగా అభివృద్ది చేయాలని పూర్ టూ రిచ్ స్కీమ్, మహిళలకు అండగా మహాశక్తి పథకం ద్వారా 18 నుండి 59 సంవత్సరాల వరకు కుటుంబం లో ఎంతమంది మహిళలు ఉన్నా వారందరికీ నెలకు 1500/- రూపాయలు మరియు పేదరికంతో ఎవరు చదువుకు దూరం కాకూడదు అనే ఉద్దేశంతో కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉన్నా వారందరికీ సంవత్సరానికి 15000/- , ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రతి రైతుకు సంవత్సరానికి 20,000/- ఆర్థిక సహాయం అదేవిధంగా జగన్ రెడ్డి పాలనలో అణచివేతకు గురవుతున్న బిసిలకు అండగా బిసి రక్షణ చట్టం, నిరుద్యోగ యువతకు నెలకు 3000/-, మంచినీటి సమస్యతో సతమతమవుతున్న పల్లెల్లో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు అందిస్తామని మ్యానిఫెస్టో నీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు,



గ్రామ పార్టీ అధ్యక్షులు .క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులు ఇంటింటికి తీసుకువెళ్లాలని ఇప్పటికే ప్రజల్లో అనూహ్య మార్పు వచ్చిందని మరింత కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, మాజీ ఎంపి మాగంటి వేంకటేశ్వరరావు (బాబు), పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, మాజీ ఎం ఎల్ సి అంగర రామ్మోహన్, చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, ఏలూరు నియోజకవర్గం ఇంచార్జి బడేటి చంటి, గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జి మద్దిపాటి వెంకటరాజు, నియోజకవర్గం పరిశీలకులు కోళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శులు శీలం వేంకటేశ్వరరావు, జయవరపు శ్రీరామ్మూర్తి, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి పాలి ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శేషు, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సొంబాబు, ములిశెట్టి నాగేశ్వరరావు, పారేపల్లి నరేష్, బొడ్డు కృష్ణ, పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లోకేష్‌తో చర్చించే స్థాయి అనిల్‌కి లేదు

▲ నోరు దురదతో మాట్లాడితే చూస్తే ఊరుకునేది లేదు

▲ మాజీ మంత్రి అనిల్‌పై మండిపడ్డ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్

వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ దక్కదన్న అసహనంతో, జగన్ పట్టించుకోవడం లేదనే భయాందోళనలో ఉన్న మాజీ మంత్రి అనిల్ కుమార్ నోటికి వచ్చినట్లు మాట్లాడటం సమంజసం కాదని... టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనిల్ భాష వింటుంటే అసహ్యం వేస్తోందని, నోటి దురద తీర్చుకోవడం కోసమే ప్రెస్ మీట్‌లు పెడుతున్నట్టుగా ఉందన్నారు. లోకేష్‌తో చర్చించే స్థాయి అనిల్‌కి లేదని, అతని స్థాయికి నీటి సంఘం అధ్యక్షుడు చాలా ఎక్కువ అని రవించద్రయాదవ్ మండిపడ్డారు. ఈ మేరకు నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ... ఇరిగేషన్ శాఖ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అనిల్ లాంటి అసమర్థ ఇరిగేషన్ మంత్రిని రాష్ట్ర ప్రజలు ఎవరూ చూసి ఉండరని, ఇరిగేషన్‌శాఖలో



నీ సమర్థత ఏపాటిదో మా కంటే మీ ముఖ్యమంత్రికే బాగా తెలుసునన్నారు. మూడేళ్లగా ఇరిగేషన్ మంత్రిగా అధికారం వెలగబెట్టిన అనిల్‌కుమార్... పోలవరం నిర్మాణంలో మట్టి అమ్ముకోవడం తప్ప సాధించింది శూన్యమన్నారు. టీడీపీ హయాంలో సోమశిల, తెలుగు గంగ ఫారెస్ట్ క్లియరెన్స్ అడ్డంకులు తొలగించినా వాటిని పూర్తి చేయలేని అసమర్థుడివి నువ్వు కాదా? అనిల్ అని నిలదీశారు. టీడీపీ హయాంలో 85 శాతం పూర్తి అయిన సంగం బ్యారేజీ పెండింగ్ 15శాతం పనులను మూడున్నరేళ్లలో పూర్తి చేయలేని దద్దమ్మ అనిల్... విగ్రహాలు పెట్టి హడావిడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. "నీకు రాజకీయ ఓనమాలు దిద్ది కార్పొరేటర్‌గా, ఎమ్మెల్యేగా తీర్చిదిద్దిన నీ బాబాయ్ నీ వ్యక్తిత్వం గురించి చెప్పిన మాటలు చాలవా?" అని బీద రవిచంద్ర ప్రశ్నించారు. సీమలోని 4 జిల్లాలు, 44 నియోజకవర్గాల్లో 1600 కి.మీ. మేర యాత్ర చేపట్టి జగన్ సొంత జిల్లాలోని ప్రజల చేత నీరాజనాలు అందుకున్న భవిష్యత్తు నాయకుడు మా నారా లోకేష్ అని... జగన్ మాదిరి వారానికి నాలుగు రోజులు పాదయాత్ర, రెండు రోజులు జైలు యాత్రలు మా నాయకుడు చేయడం లేదన్న సంగతి అనిల్ తెలుసుకుంటే మంచిదన్నారు. జీవో నెంబర్ 1తో ఇబ్బందులు పెట్టాలని చూసినా... పాదయాత్రలో గందరగోళం సృష్టిస్తున్నా లోకేష్ రామభాణంలా ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. జగన్ ను గద్దె దింపడమే లక్ష్యంగా సాగుతున్న లోకేష్ యాత్రకు ప్రజల నుంచి అనుహ్యమైన స్పందన లభిస్తోంది కాబట్టే వైసీపీ నాయకులకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వైసీపీ పాలిట అంతిమ యాత్ర కానుందని బీద రవిచంద్ర యాదవ్ వ్యాఖ్యానించారు.

# కొత్తకోట దయాకర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



- ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో నివాళులర్పించిన పలువురు టీడీపీ నేతలు

మక్తల్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్‌రెడ్డి ద్వాదశ దినకర్మ తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా, చిన్నచింతకుంట మండలం, పరకాపురం గ్రామంలోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నేతలు హాజరై దయాకర్ రెడ్డికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యలను పరామర్శించారు. దయాకర్‌రెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీ అవిర్భావం నుంచి తుదిశ్వాస విడిచే వరకు పార్టీ విధేయుడిగానే ఉన్నారని, దయాకర్ లాంటి మంచి మనిషి మన మధ్య లేకపోవడం బాధాకర మన్నారు. దయకర్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎమ్మెల్యే పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టీడీపీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు



జి.రాములు, అచ్చంపేట తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ డాక్టర్ టి. మోపతయ్య, డి. అచ్యుత రామారావు, వనపర్తి మాజీ జెడ్పీటిసి సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, రాష్ట్ర ఐటీడిపి వైస్ ప్రెసిడెంట్ టిడిపి గౌస్ నివాళులు అర్పించారు.

## కేదార్‌నాథ్ ఆలయ బంగారు కుంభకోణంపై

# విచారణకు ఉన్నత స్థాయి కమిటీ

**రూ.125 కోట్ల కుంభకోణంపై విచారణకు ఉత్తరాఖండ్ ఉన్నత స్థాయి ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది**



డేహ్రాడూన్: కేదార్‌నాథ్ ఆలయంలో గర్భగుడి బంగారు పూతతో రూ.125 కోట్ల కుంభకోణం జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై స్పందించిన ఉత్తరాఖండ్ ప్రభుత్వం దీనిపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని నిర్ణయించింది. ఆ మేరకు ఉన్నత స్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని సాంస్కృతిక, మత వ్యవహారాల కార్యదర్శి హరిచంద్ర సెమ్వాల్‌ను రాష్ట్ర పర్యాటక, మత, సాంస్కృతిక శాఖ మంత్రి సత్పాల్ మహరాజ్ ఆదేశించారు. గర్వాల్ కమీషనర్ అధ్యక్షతన ఉన్న ఈ కమిటీలో సాంకేతిక నిపుణులు, స్వర్ణకారులతో కూడిన విచారణ కమిటీ ఈ విషయాన్ని క్షుణ్ణంగా పరిశోధిస్తుంది. ఈ ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సున్నితంగా వ్యవహరిస్తోందని మంత్రి మహరాజ్ ఉద్ఘాటించారు. ఆరోపణలు నిజమని తేలితే దోషులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బద్రీనాథ్-కేదార్‌నాథ్ నిబంధనలకు అనుగుణంగా గర్భగుడి బంగారు తాపడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

1939వ సంవత్సరపు ఆలయ కమిటీ చట్టం ప్రకారం ఆలయ కమిటీ విరాళాలను స్వీకరించిందన్నారు. బంగారు పూతని నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆలయ కమిటీ అనుమతి తీసుకుందన్నారు. ఈ ప్రక్రియను భారత పురావస్తు శాఖ నిపుణులు పర్యవేక్షించారు. ఒక దాత బంగారాన్ని అందించగా, దానినే గర్భగుడి గోడలకు పూతకు వినియోగించారన్నారు. పని పూర్తయిన తర్వాత, బిల్లు, ఇతర సంబంధిత పత్రాలను ఆలయ కమిటీకి దాత సమర్పించినట్లు మహరాజ్ వివరించారు. ప్రతిపక్ష పార్టీలు అనవసరంగా సమస్యను చిలువలు, పలువలు చేసి, భారీ కుంభకోణం అంటూ ప్రచారం చేస్తూ చార్ధామ్ యాత్రకు అంతరాయం కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో, బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ గర్భగుడిలో పూతకు 23.777.800 గ్రాముల బంగారాన్ని ఉపయోగించిందన్నారు. ప్రస్తుత విలువ సుమారు రూ. 14.38 కోట్లు మాత్రమేనన్నారు. అదనంగా, పూతపూసిన పని కోసం 1.001.300 కిలోల బరువున్న రాగి పలకలను ఉపయోగించగా దీని విలువ రూ.29 లక్షలు అని చెప్పారు. అయితే, ఇటీవల కేదార్‌నాథ్ ఆలయానికి చెందిన తీర్థ పురోహిత్, చార్ధామ్ మహాపంచాయత్ వైస్ ప్రెసిడెంట్ సంతోష్ త్రివేది.. గర్భగుడి గోడల బంగారు పూత కోసం బంగారం బదులుగా ఇత్తడిని ఉపయోగించారని, ఇందులో సుమారు రూ.125 కోట్ల విలువైన కుంభకోణం జరిగిందని ఆరోపించారు.

## బీహార్‌లో కూలిన నిర్మాణంలో ఉన్న వంతెన



కిషన్‌గంజ్: బీహార్‌లోని కిషన్‌గంజ్ జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన శనివారం హటాత్తుగా కూలిపోయింది. ఖగారియా జిల్లాలో గంగా నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయి మూడు వారాలు గడవక ముందే కిషన్‌గంజ్ జిల్లాలో మెచ్చి నదిపై మరో వంతెనలోని ఒక భాగం కూలి పోవటం గమనార్హం. రాష్ట్ర రాజధాని పాట్నాకు 400 కిలోమీటర్ల దూరంలో జరిగిన ఈ ఘటనలో మెచ్చి నదిపై ఉన్న వంతెన స్తంభం కూలిపోయిందని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్ట్ డైరెక్టర్ అరవింద్ కుమార్ తెలిపారు. నిర్మాణంలో ఉన్న వంతెన కిషన్‌గంజ్, కతిహార్‌లను కలుపుతుందని చెప్పారు. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని పేర్కొన్నారు. ప్రమాద కారణాలు ఏమిటనే విషయం తేల్చేందుకు నిపుణులతో కూడిన ఐదుగురు సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైలింగ్ ప్రక్రియలో మానవ తప్పిదమే ప్రమాద కారణంతా ప్రాథమికంగా భావిస్తున్నామన్నారు. వాస్తవానికి ఈ వంతెన 2019, నవంబర్ నాటికే పూర్తి కావాల్సి ఉంది. ఈ ప్రమాదంపై బీహార్ ఇంజినీరింగ్ సర్వీసెస్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న అన్ని వంతెనలపైనా స్ట్రక్చరల్ ఆడిట్ జరిపించాలని కోరింది.



## ముంబైలో
# భారీ వర్షాలు

**ఎల్లో అలర్ట్ జారీ**

ముంబై: ముంబైలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఈ నెల 26, 27 తేదీలలో నగరానికి భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి పడటంతో అనేక వాహనాలు దెబ్బ తిన్నాయి. ఒక వారం కంటే ఎక్కువ ఆలస్యంగా రాష్ట్రంలో ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు గట్టి ప్రభావం చూపుతన్నాయి.

## హర్యానాలో 3.2 తీవ్రతతో భూకంపం




రోహ్‌తక్: హర్యానాలో శనివారం తెల్లవారుజామున భూకంపం సంభవించింది. రోహ్‌తక్‌కు వాయువ్య దిశలో తెల్లవారుజామున 3.57 గంటలకు 3.2 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. దీని వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

## పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే మీద

# ఫైటర్ జెట్ల విన్యాసాలు



సుల్తాన్‌పూర్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే ఎయిర్‌స్ట్రిప్ మీద శనివారం భారత వైమానిక దళానికి చెందిన ఫైటర్ జెట్, రవాణా విమానాలు అత్యవసర ల్యాండింగ్ జరిపాయి. సుమారు 10 జెట్‌లు, విమానాలు ఎయిర్‌స్ట్రిప్‌లో తాకి, వెళ్లే విన్యాసాలు చేశాయని సుల్తాన్‌పూర్ జిల్లా మేజిస్ట్రేట్ జస్జిత్ కౌర్ తెలిపారు. అందులో ఒక ఏఎన్ రవాణా విమానం పూర్తిగా ఎయిర్‌స్ట్రిప్‌లో ల్యాండ్ అయిందన్నారు. ఇది ఎయిర్‌స్ట్రిప్ నాణ్యత, సామర్థ్యాన్ని తనిఖీ చేయడానికి నిర్వహించిన అత్యవసర విన్యాసం అన్నారు. ఈ విన్యాసాల్లో మిరేజ్ ఫైటర్ జెట్, జాగ్వార్ జెట్, ఆంటోనోవ్ ఏఎన్32 యుద్ధ విమానాలు పాలుపంచుకున్నాయన్నారు. వైమానిక దళానికి చెందిన సీనియర్ అధికారులు, క్షేత్ర సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. దీని కోసం సుల్తాన్‌పూర్ సమీపంలోని పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే లోని 5 కిలోమీటర్ల ప్రాంతాన్ని ఈ నెల 11 నుండి సిద్ధం చేస్తున్నారు. విమానాలు సురక్షితంగా ల్యాండింగ్ అవడానికి, పైకి లేవడానిని ఎయిర్‌స్ట్రిప్ ప్రాంతం నుండి అన్ని డివైడర్‌లను తొలగించారు.

## రష్యాకు గట్టి ఎదురుదెబ్బ

# వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు




మాస్కో : ఉక్రెయిన్‌లో యుద్ధంలో రష్యాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నాళ్లూ రష్యా తరఫున పోరాడిన ప్రైవేటు సైన్యం వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు చేసింది. రష్యా సైనిక నాయకత్వాన్ని కూల్చివేస్తానని ప్రమాణం చేసి, తాను, తన 25,000 మంది యోధులు చావడానికి సిద్ధంగా ఉన్నామని వాగ్నెర్ గ్రూపు అధిపతి యెవ్జెనీ ప్రిగోజిని శనివారం ప్రకటించారు. రష్యాలోకి ప్రవేశించి కీలకమైన సైనిక ప్రధాన కార్యాలయాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఉక్రెయిన్‌లో రష్యా దాడికి నాయకత్వం వహించిన తన బలగాలు దక్షిణ రష్యాలోని రోస్టోవ్-ఆన్-డాన్ నగరంలోకి ప్రవేశించి దాని సైనిక ప్రదేశాలను నియంత్రణలోకి తీసుకున్నాయని 62 ఏళ్ల ప్రిగోజిన్ చెప్పారు. మేము సైనిక ప్రధాన కార్యాలయం లోపల ఉన్నాము. ఏరోడ్రోమ్‌తో సహా రోస్టోవ్‌లోని మిలిటరీ స్థావరాలు మా నియంత్రణలో ఉన్నాయని ఆయన చెప్పారు. రోస్టోవ్-ఆన్-డాన్‌లోని రష్యా సైనిక ప్రధాన కార్యాలయం ఉక్రెయిన్‌లో రష్యా దాడికి కీలకమైన స్థావరం. రష్యా అధికార టెలివిజన్‌లో తమ గురించి వచ్చే వార్తలు నమ్మవద్దని రష్యన్‌లకు పిలుపునిచ్చారు. భారీ భూభాగం పోతుంది. సైనికులు మూడు, నాలుగు రెట్లు ఎక్కువగా చంపబడ్డారు. రష్యా చెబుతున్న దానికంటే చాలా ఎక్కువ సంఖ్యలోనే అని ప్రిగోజిన్ చెప్పారు. ఈ రోజు మాస్కో సైన్యం, తన బలగాలను ఘోరమైన క్షిపణి దాడులతో లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు మరియు ప్రతీకారం తీర్చుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ప్రైవేటు సైన్యం నాయకుడికి, రష్యా రక్షణ స్థాపనకు మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న వైరంలో ప్రస్తుత పరిణామాలు అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయి. ఇలా ఉంటే రోస్టోవ్‌లోని పరిపాలనా భవనాలు, సిటీ సెంటర్‌లో మోహరించిన ట్యాంకులను చుట్టుముట్టిన సాయుధ బలగాలను రష్యా టీవీలు చూపించాయి. సాయుధులైన వ్యక్తులు ఎవరనేది స్పష్టంగా తెలియరాలేదు.

### తిరుగుబాటును
## కఠినంగా అణిచేస్తాం
### రష్యా అధ్యక్షుడు పుతిన్ హెచ్చరిక



మాస్కో: వాగ్నర్ గ్రూప్ చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ తిరుగు బాటుపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా ప్రతి స్పందించారు. దీనిని "అంతర్గత రాజద్రోహం"గా పేర్కొంటూ, తిరుగుబాటు చేసిన వారిపై వ్లాదిమిర్ పుతిన్ కఠినమైన శిక్షలు తీసుకుంటా మని ప్రతిజ్ఞ చేశాడు. రోస్టోవ్‌లో పరిస్థితి కష్టంగానే ఉందని రష్యా అధ్యక్షుడు కూడా అంగీకరించారు. మితిమీరిన ఆకాంక్షలు, స్వార్థ ప్రయోజనాలు దేశద్రోహానికి దారితీశాయి' అని పుతిన్ అన్నారు. తిరుగుబాటును వెన్నుపోటుగా అభివర్ణిం చారు. ఇది రష్యాకు, మా ప్రజలకు ఒక దెబ్బ. అటు వంటి ముప్పు నుండి మాతృ భూమిని రక్షించుకునేందుకు మా చర్య లు చాలా కఠినంగా ఉంటాయన్నారు. తమకు అందిన సమాచారం ఆధారంగా ఉగ్రవాద వ్యతిరేక చర్యలను ప్రారంభి స్తున్నట్లు మాస్కో మేయర్ ప్రకటించారు. రాజధాని మాస్కోతో సహా పలు ప్రధాన రష్యా నగరాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

---

## క్యాథే పసిఫిక్ విమానం టేకాఫ్‌లో సాంకేతిక లోపం

### 11 మంది ప్రయాణికులు గాయాలు

హాంకాంగ్: హాంకాంగ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో శనివారం తెల్లవారుజామున క్యాథే పసిఫిక్ జెట్‌లైనర్ విమానం టేకాఫ్ సమయంలో సాంకేతిక లోపం తలెత్తటంతో తిరిగి విమానాశ్రయంలోకి వచ్చింది. విమానాన్ని ఖాళీ చేసే సమయంలో 11 మంది ప్రయాణికులు గాయపడ్డారని ఎయిర్‌లైన్స్ తెలిపింది. అమెరికాలోవా లాస్ ఏంజిల్స్‌కు బయలుదేరిన విమానం సాంకేతిక సమస్య కారణంగా సిబ్బంది టేకాఫ్‌లో సమస్య కారణంగా గేట్ వద్దకు తిరిగి వచ్చింది. ముందుజాగ్రత్తగా ప్రయాణీకులను తరలిస్తుండగా అనుకోకుండా 11 మంది గాయపపడ్డాంరు. విమానం నుంచి ప్రయాణికులను దించేందుకు ఐదు ఎస్కేప్ స్లైడ్‌లను ఉపయోగించారని పేర్కొంది. క్యాథే పసిఫిక్ ఈ సమస్యపై ఎలాంటి వివరాలు ఇవ్వలేదు. అయితే హాంకాంగ్ పోలీసులు మాత్రం విమానం టైర్‌లలో ఒకటి వేడెక్కి పగిలిందని తెలిపారు. ఈ విమానంలో 293 మంది ప్రయాణికులు, 17 మంది సిబ్బంది ఉన్నారు. తరలింపు ప్రక్రియలో గాయపడిన 11 మంది ప్రయాణికులు ఆసుపత్రిలో చికిత్స పొంది, డిశ్చార్జ్ అయ్యారని ఎయిర్‌లైన్స్ తరువాత తెలిపింది. వేరొక విమానాన్ని ఉపయోగించి, విమానం 283 మంది ప్రయాణికులతో ఉదయం 10:12 గంటలకు లాస్ ఏంజిల్స్‌కు బయలుదేరింది.

## బంగారు గనిలో 31 మంది మైనర్లు మృతి



కనీసం 31 మంది మైనర్లు దక్షిణాఫ్రికాలో మూసేసిన బంగారు గనిలో మృతి చెందిన విషయం వెలుగులోకి వచ్చింది. వీరు ఒక నెల క్రితం మరణించినట్లు భావిస్తున్నారు. వారు తప్పిపోయినట్లు బంధువులు గతంలోనే ఫిర్యాదు చేసిఉన్నారు. వారందరూ మూసేసిన బంగారు గనిలో విషవాయువుల ప్రభావంతో మృతి చెందినట్టు ఇప్పుడు వెలుగులోకి వచ్చినదని అధికారులు శుక్రవారం తెలిపారు.

ఈ మైనర్లు అందరూ పొరుగు దేశం లెసోతో నుండి అక్రమంగా దక్షిణాఫ్రికాలోకి ప్రవేశించారు. మైనర్లు చనిపోయారని భావిస్తున్న గనిలో మీథేన్ గ్యాస్ స్థాయిలు ఇప్పటికీ ప్రమాదకరంగా ఉన్నందున గనిలో శోధన ఆలస్యం అవుతోందని జాతీయ ఖనిజ, ఇంధన వనరుల శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. సెంట్రల్ ఫ్రీ స్టేట్ ప్రావిన్స్‌లోని వెల్‌కామ్ నగరంలోని ఈ గనిని గతంలో దక్షిణాఫ్రికాలోని అతిపెద్ద గోల్డ్ మైనింగ్ కంపెనీ నిర్వహించేది. అయితే 1990లలో మూసివేశారని తెలిపింది. ప్రమాదం వివరాలపై దర్యాప్తు జరుగుతోందన్నారు.

# జగన్ రెడ్డి ప్రోద్బలంతో మత్తులో వైసీపీ సైకోలు



రాప్తాడు ఎమ్మెల్యే
ప్రకాష్ రెడ్డి అనుచరులు
గంజాయి కొట్టి వీరంగం

ఎమ్మెల్యే స్టిక్కర్ వేసుకుని
ఇన్నోవో కారుతో
అందరినీ గుద్దుతూ
రెచ్చిపోయిన
బుల్లి బులుగు సైకోలు




